అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
సోమవారం 09 డిశంబర్ 2024 పేజీలు : 04

# ప్రభుత్వ భూముల జోలికి వస్తే క్రిమినల్ కేసులు

- కదిరి ప్రాంత అభివృద్ధి కోసం కలిసి కట్టుగా పాటుపడతాం
- అక్రమాలకు పాల్పడితే ఎంతటివారైనా చర్యలు తప్పవ్..
- రియల్ ఎస్టేట్ వ్యాపారుల సమావేశంలో ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్




సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్, టిడిపి రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి వాల్మీకి పవన్‌కుమార్‌రెడ్డి

**కదిరి, డిసెంబర్ 8 ప్రభాతవార్త**

ప్రభుత్వ భూములు ఆక్రమిస్తే క్రిమినల్ కేసులు తప్పవని ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ పేర్కొన్నారు. ఆదివారం స్థానిక మున్సిపల్ కార్యాలయ ఆవరణంలో అధికారులు, రియల్ ఎస్టేట్ వ్యాపారులు, రైతులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కదిరి ప్రాంతంలో గత కొన్ని సంవత్సరాలుగా మున్సిపల్ ఆదాయానికి గండికొడుతూ పెద్ద ఎత్తున అక్రమ లే ఔట్లు వేసి వినియోగ దారులకు మోసం చేస్తున్నారన్నారు. ఇలాంటి పరిస్థితులు క్షేత్రస్థాయిలో తెలుసుకోవడానికి ఈ రోజు సమావేశాన్ని ఏర్పాటు చేశామన్నారు. అక్రమ లే ఔట్లలో స్థలాలు కొనడం వల్ల వినియోగదారులకు ఒక పక్క మున్సిపల్ ప్లాన్ అప్రూవల్ లేకుండా, మరోపక్క బ్యాంకు రుణాలు రాకుండా ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. దీంతోపాటు లే ఔట్లను క్రమబద్ధీకరిస్తే ఆ ప్రాంతం అభివృద్ధితోపాటు మౌలిక సదుపాయాలు కూడా ఉంటాయన్నారు. ఇప్పటికే చాలా మంది ఇలాంటి ప్లాట్లను కొని, దొంగ పట్టాలు, దొంగ రిజిస్ట్రేషన్లు కూడా జరిగాయని, వీటన్నింటిపై పూర్తి స్థాయిలో విచారణ జరిపిస్తామన్నారు. రియల్‌ఎస్టేట్ వ్యాపారులకు, వ్యాపారం చేసే మధ్యస్తులకు తాము వ్యతిరేకం కాదన్నారు. కదిరి ప్రాంత అభివృద్ది కోసం అందరి ఆలోచనలను పరిగణలోకి తీసుకుని ఒక నిర్ణయం తీసుకుంటామని, వినియోగదారులు కూడా తమ ఆలోచనలను తెలపాలని సూచించారు. వైసీపీ నేతలు జమిలీ ఎన్నికలు వస్తాయని కలలు కంటున్నాయని, ఐదేళ్ల తర్వాతనే ఎన్నికలు వస్తాయన్నారు. సంపాదించడానికి సరైన మ ఆర్గంలో వెళ్లాలని, అక్రమ మార్గంలో వెళ్తే చూస్తూ ఊరుకోబోమని హెచ్చరించారు. అధికారులను బెదిరించి పనులు చేసుకోవాలని చూస్తే ఆ పనులు జరగవన్నారు. ఈ కూటమి ప్రభుత్వంలో జరగనివ్వమని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఏ పార్టీ వారు తప్పు చేసినా ఉపేక్షించే పరిస్థితి లేదని ఈ సందర్భంగా ఎమ్మెల్యే తెలిపారు. వాల్మీకి విద్యా సంస్థల ఛైర్మన్, టిడిపిరాష్ట్ర కార్య నిర్వహక కార్యదర్శి పాలవల పవన్ కుమార్ మాట్లాడుతూ.. కదిరి ప్రాంత అభివృద్ధికి ఎమ్మెల్యేకందికుంట వెంకట ప్రసాద్ తసీఉకున్న ఆలోచనలకు అనుగుణంగా తామంతా కలిసి కట్టుగా అభివృద్ధి కోసం పాటుపడుతామన్నారు. అయితే కదిరి ప్రాంతంలో పరిశ్రమలు లేవని ఈ ప్రాంత ప్రజలు రియల్ ఎస్టేట్ రంగంపైనే ఆధారపడి వ్యాపారాలు చేసుకుంటున్నారన్నారు. గత కొన్ని సంవత్సరాల క్రితం అక్రమ లే ఔట్లు ఇక్కడి వినియోగదారులు ప్లాట్లు కొన్న మాట వాస్తవమేనని, మున్సిపల్, రిజిస్ట్రేషన్, రెవెన్యూ శాఖ అధికారుల సమస్యలు కూడా ఇందులో ఉన్నాయన్నారు. వ్యవసాయ భూమి వ్యవసాయేతర భూమిగా మార్చాలంటే సంవత్సర కాలం రెవెన్యూ కార్యాలయం చుట్టూ తిప్పు కోవడం ఒక విషయం అయితే మరోపక్క ప్లాన్ల కోసం మున్సిపల్ అధికారులు పైసలు ఇవ్వందే పనిచేయని పరిస ఇథతి అన్నారు. ఈ రెండు శాఖలను పక్కన పెడితే రిజిస్ట్రేషన్ కార ఆయలయంలో పైసలు ఇవ్వందే రిజిస్ట్రేషన్లు జరగవని, ప్రైవేట్ వ్యక్తులదే హవా ఎక్కువైందన్నారు. ఇలా మూడు శాఖల సమస్యలను బేరీజు వేసుకుంటే రియల్ ఎస్టేట్ వ్యాపారులు భూమి కొని సంవత్సర కాలం చుట్టూ కార్యాలయం చుట్టూ తిరగలేకపోవడం ఒక కారణమైతే, ఏదో ఆర్థిక ఇబ్బంది వల్ల అగ్రిమెంట్ సమయంలోతాను కొనన్న సమయంలోనే ప్లాట్లు వినియోగదారులకి అంతో ఇంతో కొద్దిస్థాయిలో అమ్ముకుంటారన్నారు. భవిష్యత్తులో కొత్తగా వేసే లే ఔట్లలో కచ్చితంగా ప్లాన్ అప్రూవల్‌తోపాటు లే ఔట్ల పరిశీలన, ప్రభుత్వ స్థలాల మినహాయింపు వంటి వాటికి తామంతా చేసుకుంటామని ఈ సందర్భంగా తెలిపారు. చిన్నా, మధ్య తరగతి ప్రజలు రెండు, మూడు సెంట్ల స్థలాలు అప్రూవల్ లేని లే ఔట్లలో విక్రయించి ఉంటారని, అవి రెండు మూడు చేతులు మారి, ప్రస్తుతం తమ ఆర్థిక పరిస్థితుల ఇబ్బందుల వల్ల విక్రయించడానికి వెళితే.. రిజిస్ట్రేషన్లుచేయడం లేదని ఇలాంటి సమస్యలను దృష్టిలో పెట్టుకుని నిర్ణయాలు తీసుకోవాలని ఆయన సూచించారు.రియల్ ఎస్టేట్ వ్యాపారులు వినియోగదారుని భద్రత కోరతామని తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే పార్థసారధి, ఆర్డిఒ వివిఎస్ శర్మ, తహశీల్దారు మురళీకృష్ణ, మున్సిపల్ కమిషనర్ కిరణ్‌కుమార్, సబ్ రిజిస్ట్రర్ శ్రీనివాసులు, రియల్ ఎస్టేట్ వ్యాపారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# బ్యాంకులనే బురిడీ కొట్టించిన మెప్మా ఉద్యోగి

- తన లంచం కోసం సీఓల ప్రమేయం లేకుండా సంతకం పెట్టిన ధర్మవరం సీఎంఎం బండి వెంకటేష్
- ఇప్పటికే కోట్ల రుణాల డబ్బులు రికవరీ కాక తలలు పట్టుకున్న బ్యాంకర్లు

**ధర్మవరం, డిసెంబర్ 8 ప్రభాతవార్త**

ధర్మవరం పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా) పేరుకే.. కానీ ఉపయోగపడుతోంది మాత్రం మెప్మాలో అవినీతిపరులకే.. కోట్లు కూడ పెట్టే ఆదాయ వనరుగా మారిపోయింది. పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా) ధర్మవ రం శాఖ, అందులో భాగంగానే ధర్మవరం మెప్మాలో పని చేసే సీఎంఎం ఆ శాఖ అధికారి బండి వెంకటేష్ కమ్యూనిటీ ఆర్గనైజర్ల ప్రమేయం లేకుండా స్వయంగా ఆయనే బ్యాంకులకు వెళ్లి మరి ఇలాంటి నకిలీ సభ్యుల మహిళ గ్రూపులకు రుణాలు ఇప్పించడం పలు విమర్శలకు తావిస్తోంది. కమ్యూనిటీ ఆర్గనైజర్ల ప్రమేయం ఉంటే తమ బండారం బయటపడుతుందని వారి ప్రమే యం లేకుండా తన లంచం కోసం బ్యాంకులకు వెళ్లి మరీ రుణాలు మం జూరు చేయించిన ఘనత ధర్మవరం మెప్మా అధికారిది. పట్టణంలోని ఓ బ్యాంకులో ఐదు నకిలీ సభ్యుల మహిళ గ్రూపులకు రుణాలు దగ్గరుండి స్వ యంగా ఆయనే ఇప్పించారు. శ్రీ మారుతి, మహిళా పొదుపు సంఘం దుర్గా భవాని మహిళా సంఘం వాసవి మహిళా సంఘం విజయలక్ష్మి మహిళ పొదుపు సంఘం శిర్డి సాయి మహిళా పొదుపు సంఘం ఇలా ఐదు మహిళా గ్రూపుల సభ్యులకు బ్యాంకు సిబ్బంది రుణాలు మంజూరు చేశారు. ఆ శాఖ అధికారి స్వయంగా బ్యాంకుకు రావడంతో బ్యాంకర్లు మరో మాట మాట్లాడ కుండా సభ్యులకు రుణాలు మంజూరు చేశారు. సభ్యుల మధ్య డబ్బుల పం పకాల విషయంలో విభేదాలు రావడంతో సమాచారం బయటకు పొక్కింది.

**మరికొన్ని బ్యాంకుల్లో ఇదే తనతో కొనసాగించిన మెప్మా అధికారి..!**

ధర్మవరం పట్టణంలో మరికొన్ని బ్యాంకుల్లో కూడా ఇదే తంతు కొన సాగిచడమే కాకుండా భారీగా ఇదే అధికారి ఈ నకిలీ మహిళా గ్రూపుల సభ్యు లకు రుణాలు మంజూరు చేయించినట్టు ఆరోపణలు ఉన్నాయి. ఇటీవలే పట్టణంలోని బస్టాండ్ రోడ్‌లో ఉన్న ఓ బ్యాంకులో ఇలాంటి నకిలీ సభ్యుల మహిళా గ్రూపుల రుణాలకు సంబంధించి కుంభకోణం బయటికి రావడంతో అన్ని బ్యాంకుల అధికా రులు అప్రమత్తమై మహిళా గ్రూపు సభ్యులపై ఆరా తీయడం ప్రారంభమైంది. ఇప్పటికే పట్టణంలో చాలా బ్యాంకుల్లో మహిళా గ్రూపు సభ్యుల రుణాలు రికవరీ కాక కోట్ల డబ్బులు రూపా యలు ఎక్కడ కక్కడ కనుమరుగైందని బ్యాంకర్లు వనికిపోతు న్నా రు. మెప్మా అధికారుల స్వలాభం కో సం బ్యాంకు అధికారులను కూడా బురిడి కొట్టించి ఇలాంటి నకిలీ గ్రూపు సభ్యులకు రుణా లు మంజూరు చేయించ దం తమ ఉద్యోగులకే ఎసరు వచ్చే లా ఉందని బ్యాంకు ఉద్యోగు ఆం దోళన వ్యక్తం చేస్తున్నా రు.



నకిలీ మహిళ సంఘం సభ్యుల దస్త్రంపై మెప్మా అధికారి సంతకం

**మెప్మా ఉద్యోగిపై చర్యలు తీసుకుంటే రుణాలు రికవరీ కావు.. బ్యాంకర్ల ఆవేదన..!**

ఇటీవల దాదాపు నాలుగు నెలల నుంచి కమ్యూనిటీ ఆర్గనైజర్లకు ప్రభుత్వం న ఉంచి ఏ ఒక్క మహిళా గ్రూపుకు రుణాలు మ ంజూరు చేయ వద్దని స్పష్టంగా ఆదేశాలు ఉన్నప్పటికీ ధర్మవరం మెప్మా అధికారి స్వలాభం కోసం బ్యాంకర్లను ఒప్పించి మరీ రుణాలు ఇప్పించారు. అయితే ప్రస్తుతం ఎదుర్కొంటున్న అవినీతి ఆరోపణలతో ఆయనపై అధికారులు చర్యలు చేపడి తే రుణాలు రివకవరీ కావడం కష్టంగా మారుతుందని బ్యాంకర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మెప్మా ఉన్నతాధికారులు అర్బన్‌లో ఉన్న మహిళా గ్రూపులపై విచారణ జరిపించడమే కాకుండా రుణాల రికవరీ కూడా చేయించే విధంగా బాధ్యత తీసుకోవాలని బ్యాంకర్లు కోరుతున్నారు.

# సుస్థిర సర్కారు కాంగ్రెస్‌కే సాధ్యం

- గ్యారంటీ యోజనలకే ప్రజల మద్దతు....
సండూరు ఓటర్ల కృతజ్ఞతా సభలో సీఎం సిద్ధరామయ్య



సండూరులో ఓటర్లకు కృతజ్ఞతా సభను ప్రారంభిస్తున్న ముఖ్యమంత్రి సిద్ధరామయ్య. డి.సి.ఎం. డి.కె.శివకుమార్, మంత్రి జమీర్‌అహ్మద్‌ఖాన్‌లు ఉన్నారు

**బళ్లారి, డిశంబర్08, ప్రభాతవార్త**

నవంబర్ 13న జరిగిన సండూరు క్షేత్రం ఉప ఎన్నికల్లో పార్టీ అభ్యర్థి అన్నపూర్ణ తుకారాం ఘన విజయం సాధించిన నేపథ్యంలో ఆదివారంనాడు సండూరు పట్టణంలో కాంగ్రెస్ పార్టీచే ఓటర్లకు అభినందన సమావేశం ఏర్పాటు చేశారు. సమావేశాన్ని ముఖ్యమంత్రి సిద్ధరామయ్య ప్రారంభించి మాట్లాడారు. ఉప ఎన్నికల ప్రచారంలో నేను మూడు రోజులపాటు ఇక్కడ ఉన్నాను, అభ్యర్థి అన్నపూర్ణ గెలుపు ఖాయం, గెలిచిన తర్వాత మీకందరికీ అభినందనలు తెలిపేందుకు మళ్లీ సండూరుకు వస్తానని చెప్పాను, మీరంతా మతవాది బీజేపీని తిరస్కరించి ఈ క్షేత్రాన్ని కాంగ్రెస్ కంచుకోటగా మరొకసారి ప్రజలు నిరూపించారు. క్షేత్రం ప్రజలందరికీ నా కృతజ్ఞతాభినందనలు అన్నారు. దేశంలోని ఏ రాష్ట్ర ప్రభుత్వం కూడా నిరుపేదల, వెనుకబడిన, దళితుల, రైతుల ఆర్థిక, సామాజికశక్తినిచ్చే ప్రయత్నం చేయలేదు. తమ కాంగ్రెస్ పార్టీ చేస్తున్నదని ధీమా వ్యక్తం చేశారు. సిద్ధరామయ్య ప్రభుత్వం కూలిపోతుందని బీజేపీవారు, జేడీఎస్‌కు చెందిన కుమారస్వామి ఎదురు చూస్తున్నారని, సిద్ధరామయ్య ఇమేజ్‌కు మసిపూసేందుకు చేసిన ప్రయత్నం ఫలించలేదని, ఐదేళ్లపాటు తమ ప్రభుత్వం స్థిరంగా కొనసాగుతుందని, ఎవరూ తమ ప్రభుత్వాన్ని అల్లాడించలేరని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం ఆర్థికంగా, ధృఢంగా ఉన్నదని, అభివృద్ధి కార్యాలు నిరంతరంగా కొనసాగుతాయన్నారు. వచ్చే జెడ్పీ, తాలూకా పంచాయతీ ఎన్నికల్లోనూ ఈ ఉప ఎన్నికల్లో మాదిరిగా కాంగ్రెస్ పార్టీకి బంపర్ మెజార్టీ గెలుపు తీసుకురావాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఉప ముఖ్యమంత్రి డి.కె.శివకుమార్ మాట్లాడుతూ ఓటర్లే మాకు ఈశ్వరుడు, సండూరును కర్నాటక కాశ్మీర్‌గా మహాత్మాగాంధీ పిలిచారు, మల్లికార్జున ఖర్గే మార్గదర్శకంలో బెళగావిలో జరిగే కాంగ్రెస్ సమావేశాల శతాబ్ది ఉత్సవాన్ని యేడాది పొడుగునా ఆచరిస్తామని చెప్పారు. రాష్ట్రంలో 149 ఎమ్మెల్యేలను కలిగి ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం కూలగొట్టేందుకు ఎవరితరం కాదని సవాల్ విసిరారు. గ్యారంటీ యోజనలకు ఓటర్లు ఇచ్చిన ప్రాధాన్యత అమోఘమని, ఎన్నటికీ గ్యారంటీ యోజనలు నిలిపేదిలేదని హామీ ఇచ్చారు. రాష్ట్ర కార్మికశాఖ మంత్రి సంతోష్‌లాడ్ మాట్లాడుతూ సండూరు కాంగ్రెస్ కంచుకోట అని సండూరు ప్రజలు నేడు మరొకసారి రుజువు చేశారన్నారు. ఇప్పటివరకు తుకారాం ఈ క్షేత్రం అభివృద్ధికి శ్రమించారని, ఆయన మాదిరిగానే అన్నపూర్ణ కూడా శ్రమిస్తారని చెప్పారు. మీ అందరి సహకారం ఉండాలన్నారు. ఎన్నికల్లో చెప్పినట్లుగా మీ వద్దకు వచ్చిన బీజేపీ వారి సొల్లు కబుర్లు నమ్మకుండా వారి అభ్యర్థికి గుణపాఠం చెప్పారని, ఎమ్మెల్యే అన్నపూర్ణ వెంట మేము ఉండి క్షేత్రం అభివృద్ధికి శ్రమిస్తామన్నారు. జిల్లా ఇన్‌చార్జి మంత్రి జమీర్‌అహ్మద్‌ఖాన్ మాట్లాడుతూ సండూరు క్షేత్రానికి 2 వేల ఇళ్లు నిరుపేదలకు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. సండూరు పట్టణానికి వెయ్యి ఇళ్లు కూడా ఇస్తామని తెలిపిన మంత్రి, అభివృద్ధి విషయంలో అన్నపూర్ణ శక్తివంచన లేకుండా పని చేస్తారని అభిప్రాయం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ఈ సంవత్సరం ఆశ్రయ యోజన కింద 36,780 ఇళ్లను నిర్మించడం జరుగుతుందని, అదనంగా 42 వేల ఇళ్ల నిర్మాణాల లక్ష్యం పెట్టుకున్నట్లు చెప్పారు. బెంగళూరులో నిరుపేదలకు ఇళ్లను నిర్మించి ఇస్తామని చెప్పారు. మేము సాధన చేసి చూపిస్తామని, ఆ తర్వాతే ఓట్లు అడుగుతామని, బీజేపీ వారికి హిందూ ముస్లీం అంటూ గొడవలు సృష్టిస్తున్నారని విమర్శించారు. బళ్లారి జిల్లాలో మృతిచెందిన బాలింత మహిళల కుటుంబాలకు రూ.5 లక్షలు చొప్పున పరిహారం అందజేస్తున్నట్లు వివరించారు. ఈ సందర్భంలో బళ్లారి ఎంపీ తుకారాం, ఎమ్మెల్యేలు జె.ఎన్.గణేష్, నాగరాజ్, డా.శ్రీనివాస్, లిడ్కర్ అధ్యక్షుడు ముద్రంగి నాగరాజ్, కెఎంఎఫ్ అధ్యక్షులు భీమానాయక్, మాజీ మంత్రి పి.టి.పరమేశ్వర్‌నాయక్, మాజీ ఎమ్మెల్సీ కెఎస్‌ఎల్ స్వామి, డీసీసీ అధ్యక్షులు అల్లం ప్రశాంత్, సిరాజ్‌షేక్, బి.వి.శివయోగి, విశ్వాస్‌లాడ్ తదితరులు పాల్గొన్నారు.

## వాల్మీకి బోయ సామాజిక వర్గాన్ని

# షెడ్యూల్డ్ తెగల కేంద్ర జాబితాలో చేర్చాలి

- డిప్యూటీ డైరెక్టర్ జనరల్ బిశ్వజిత్, అడిషనల్ ఆర్‌జిఐ సునీల్‌కుమార్‌కు విన్నవించిన అనంతపురం ఎంపి అంబికా లక్ష్మీనారాయణ

**అనంతపురం అర్బన్, డిసెంబర్ 8 ప్రభాతవార్త**

వాల్మీకి బోయ సామాజిక వర్గాన్ని షెడ్యూల్డ్ తెగల (ఎస్టీ) కేంద్ర జాబితాలో చేర్చాలని అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ కోరారు. ఈ మేరకు న్యూఢిల్లీలో డిప్యూటీ డైరెక్టర్ జనరల్ బిశ్వజిత్, అడిషనల్ ఆర్‌జిఐ సునీల్‌కుమార్‌లను తెలంగాణ మాజీ మంత్రి, ఎంపి ఈటెల రాజేందర్‌తోపాటు ఎంపి అంబికా లక్ష్మీనారాయణ కలసి ఆర్‌జిఐ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎంపి అంబికా మాట్లాడుతూ.. ఆంధ్రప్రదేశ్లోని వాల్మీకి బోయ సామాజికవర్గానికి సంబంధించి చాలా కాలంగా నలుగుతున్న సమస్యను మీ దృష్టికి తీసుకువస్తున్నామని, కూటమి నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం విస్తృతంగా ప్రయత్నాలు చేసినప్పటికీ, షెడ్యూల్డ్ తెగల (ఎస్టీ) కేంద్ర జాబితాలో చేర్చడంలో జాప్యం కారణంగా ఈ సంఘం గణనీయమైన సవాళ్లను ఎదుర్కొంటూనే ఉంటుందని తెలిపారు. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని విశాఖపట్నం, శ్రీకాకుళం, విజయనగరం, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి జిల్లాలోని షెడ్యూల్డ్ ప్రాంతాలలో మాత్రమే వాల్మీకి సామాజిక వర్గ షెడ్యూల్డ్ తెగలుగా గుర్తింపు పొందిందని, వాల్మీకి/బోయ సామాజికవర్గం యొక్క విస్తృత సామాజిక-ఆర్థిక వెనుకబాటుతనాన్ని గుర్తించి, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, వారిని ఎస్‌టి కేటగిరిలో చేర్చాలని సిఫార్సు చేస్తూ డిసెంబర్ 2, 2017న అప్పటి ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు ఒక తీర్మానాన్ని శాసనభలో ప్రవేశ పెట్టి ఆమోదించిందన్నారు. ఈ తీర్మానం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎసీ ్, ఎస్టీ కమిషన్ యొక్క నివేదిక ఫలితాల ఆధారంగా రూపొందించబడిందని, సత్యపాల్ కమిటీ నిర్వహించిన ఎథ్నోగ్రాఫిక్ అధ్యయనంలో తేలిందని, ఈ అధ్యయనాలు వాల్మీకి/బోయ వర్గాల వెనుకబాటుతనాన్ని స్పష్టంగా నిర్ధారించాయని, లోకూర్ క మిటీ గుర్తించిన ప్రమాణాలకు అనుగుణంగా ఉన్నాయన్నారు. స్థాపించబడిన పద్ధతులను అనుసరించి, వ్యాఖ్యల కోసం రిజిస్ట్రార్ జనరల్ ఆఫ్ ఇండియా (ఆర్‌జిఐ)కి ఈ ప్రతిపాదన సూచించబడిందని, ఆర్‌జిఐ, మే 10, 2018 నాటి ప్రతిస్పందనలో, ప్రతిపాదనపై మరింత వివరణ కోసం కోరిందని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సెప్టెంబర్ 5, 2018న ఆర్‌జిఐ కోరిన అదనపు వివరాలను తక్షణమే అందించిందని, సంఘం యొక్క కేసును మరింత ఎథ్నోగ్రాఫిక్ సాక్ష్యం, సమర్థనతో బలపరిచిందని, అయితే, ఈ ప్రతిపాదన భారత ప్రభుత్వం వద్ద పెండింగ్‌లో ఉందని, వాల్మీకి/బోయ సమాజాన్ని అనిశ్చితి, నిరంతర లేమిలో ఉంచిందన్నారు. విషయం యొక్క సంక్లిష్టత, సున్నితత్వం దృష్ట్యా, ఆంధ్రర్పదేశ్ రాష్ట్ర ప్రభుత్వం నుంచి చురుకైన మద్దతు, సదుపాయంతో ఆర్‌జిఐ వాల్మీకి/బోయ సమాజంపై సమగ్ర అధ్యయనాన్ని చేపట్టాలని తాను ప్రతిపాదిస్తున్నానన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆర్‌జిఐకి అవసరమైన అన్ని సహాయాన్ని అందించడానికి, అట్టడుగు వర్గాలకు సరైన గుర్తింపు, ఉద్ధరణను నిర్ధారించడానికి పూర్తిగా కట్టుబడి ఉందని తెలిపారు. త్వరితగతిన కేంద్ర ప్రభుత్వం సానుకూల నిర్ణయం తీసుకొనుటకు చర్యలు తీసుకోవాల్సిందిగా కోరుతున్నామన్నారు.



డిప్యూటీ డైరెక్టర్ జనరల్ బిశ్వజిత్, అడిషనల్ ఆర్‌జిఐ సునీల్‌కుమార్‌కు వినతిపత్రం అందజేస్తున్న ఎంపి అంబికా లక్ష్మీనారాయణ

# హంద్రీనీవా లైనింగ్ పనులు ఎట్టి పరిస్థితుల్లోనూ కొనసాగనివ్వం..!

- హంద్రీనీవా కాలువను 10వేల క్యూసెక్కుల సామర్థ్యంతో వెడల్పు చేయాలి - చంద్రబాబు ప్రభుత్వం లైనింగ్ పేరిట రైతాంగాన్ని మరోసారి మోసం చేస్తోంది - హామీలు నెరవేర్చకపోగా విద్యుత్ వినియోగదారులపై రూ.15వేల కోట్ల భారం - పెంచిన చార్జీలు తగ్గించి స్మార్ట్ మీటర్ల బిగింపును వెంటనే నిలిపివేయాలి - విలేఖరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు వై.మధుసూదన్‌రెడ్డి - రైతాంగ సమస్యలపై ఆందోళనలు, జనవరిలో పాదయాత్ర చేస్తున్నట్లు వెల్లడి

**ఉరవకొండ, డిసెంబర్ 8 ప్రభాతవార్త**

హంద్రీనీవా కాలువను వెడల్పు చేస్తామని చెప్పి ఇప్పుడు లైనింగ్ పనులు చేపట్టి నీటిని తమ ప్రాంతానికి తరలించుకొని పోవాలని చంద్రబాబు య త్నిస్తు న్నారని ఎట్టి పరిస్థితుల్లోనూ పనులు కొనసాగనివ్వమని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు వై.మధుసూదన్‌రెడ్డి స్పష్టం చేశారు. పట్టణంలోని ఆర్అం డ్‌బీ గెస్ట్‌హౌ స్‌లో ఆదివారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వై.మధుసూదన్‌రెడ్డి మాట్లాడుతూ రాయలసీమ ముఖ్య ంగా అనంతపురం జిల్లాకు వరప్రసాదిని అయిన హంద్రీనీవా ప్రధాన కాలువ పూర్తీ అయినా ఇప్పటివరకు ఆయకట్టుకు నీళ్లు లేవని రైతులే అక్క డక్కడ మోటార్లు పెట్టుకొని నీటిని పొలాలకు తీసుకెళుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గడిచిన 10 సంవత్సరాల కాలంలో వందల టీఎంసీల నీళ్లు కళ్లము ందే పారుతుంటే ఆనీరు పొలాలు చేరే మార్గంలేక రైతులు తీవ్ర మనోవేదనకు గురవుతూ వస్తున్నారన్నారు. దివంగత ఎన్టీఆర్ రాయలసీమ ప్రాంతానికి మే లు చేయాలని హంద్రీనీవాను రూపకల్పనచేస్తే ఆతరువాత ముఖ్యమంత్రి చంద్రబాబు ఆ ఆలోచనలను ముందుకు తీసుకుపోగా కాంగ్రెస్ ప్రభుత్వ ముఖ్యమంత్రి దివంగత వై.ఎస్.రాజశేఖ రరెడ్డి హంద్రీనీవా ద్వారా జిల్లాలో 4.5 లక్షల ఎకరాలకు సాగునీటిని అందించాలన్న సంకల్పంతో ప్ర ధాన కాలువ నిర్మాణాన్ని పూర్తీ చేశారన్నారు.

దురదృష్టవశాత్తు ఆయన మర ణం తరువాత రాష్ట్ర విభజన, వివిధ కారణాలతో పనులు ముందుకు సాగలే దన్నారు. అయితే తిరిగి అధికారం చేపట్టిన చంద్రబాబు, జగన్ ప్రభు త్వాలు డిస్ట్రిబ్యూటరీలు, కాలువ వెడల్పు కు హామీలు ఇచ్చినా నిలబెట్టు కోలేక పోయాయని వై.మధుసూ దన్‌రెడ్డి ఎద్దేవా చేశారు. హంద్రీనీవాను వెడల్పు చేస్తా మన్న చంద్రబాబు ఇప్పుడు లైనింగ్ పనులు చేపట్టడం రైతాంగా న్ని మోసంచేసి జిల్లాలో వ్యవసాయాన్ని పూర్తిగా నాశనం చేయడమే అవుతుందన్నారు. హంద్రీ నీవాను 10వేల క్యూసెక్కుల సామర్థ్యంతో వెడల్పు చేయా లని ప్రతిపాధిత ఆయకట్టు కు నీరు ఇస్తూనే చెరువుల న్నింటినీ నింపాలని డిమాం డ్ చేశారు. ముందు డిస్ట్రిబ్యూటరీ వ్యవస్థను పూర్తిస్థా యిలో ఏర్పాటు చేసి నియో జకవర్గంలో 80 వేల ఎకరాలకు నీరివాల న్నారు. ఇందుకు ముఖ్య మంత్రి, మంత్రులు చొరవ చూపాలని కోరారు. జిల్లా రైతా ంగాన్ని ఆదుకోవడంలో ప్రభుత్వ వైఫల ్యంపై రైతాం గాన్ని కలు పుకొని కాం గ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆం దోళన కార్యక్రమాలు చేపడుతామని జనవరి లో పాదయాత్ర చేపట్టాలని కార్యాచరణ రూపొందిస్తు న్నట్లు వై.మధుసూదన్‌రెడ్డి పేర్కొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు వై.మధుసూదన్‌రెడ్డి

**విద్యుత్ చార్జీలు ఉపసంహరించి స్మార్ట్ మీటర్ల బిగింపు నిలిపివేయాలి :** ట్రూ ఆఫ్ చార్జీలు, ఇందన సర్దుబాటు చార్జీల పేరుతో ప్రజలపై మోపిన 15వేల కోట్ల రూపాయల విద్యుత్ భారాన్ని ప్రభుత్వం వెంటనే ఉపసంహరి ంచుకోవాలని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వై.మధుసూదన్‌రెడ్డి డిమాండ్ చేశారు. ప్రీపెయిడ్ స్మార్ట్ మీటర్ల బిగింపును ఎక్కడికక్కడ నిలిపివేయాలని స్మార్ట్ మీటర్లతో ప్రజలపై మరింత భారం పడుతుందన్నారు. చంద్రబాబు నాయ కత్వంలోని కూటమి ప్రభుత్వం ఏర్పడి 200 రోజులు పూర్తీ కావస్తుం డగా ఎన్నికల్లో ప్రజలకిచ్చిన ఏఒక్క హామీ నెరవేర్చకపోగా సంక్షేమ పథకాల రద్దుతో ప్రజలు తీవ్ర నిరాశతో ఉన్నారన్నారన్నారు. నష్టాల్లో ఉన్న డిస్కంల భారాన్ని ప్రభుత్వం భరించాలిగాని ఇలా ఎడాపెడా చార్జీలు పెంచి ప్రజల నడ్డి విర్చడం సరైందికాదన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి కొకుంట్ల శీన, నాయకులు వలీ, వంశీ, రవి తదితరులు పాల్గొన్నారు.

# పాలించేవాడు రాజు- మడకశిర ప్రజల గుండెల్లో నిలిచిన ఎంఎస్.రాజు

- మడకశిర అభివృద్ధే ధ్యేయంగా సేవే లక్ష్యంగా ముందడుగు - సంక్షేమ సారధిగా ఎమ్మెల్యే ఎంఎస్.రాజు



ఆర్థిక సాయం చేస్తున్న ఎమ్మెల్యే ఎంఎస్.రాజు (దాచిన చిత్రం)

**మడకశిర డిసెంబర్ 08 ప్రభాతవార్త;**

నిత్య శ్రామికుడు విరామమెరుగని వీరుడు స్వార్థమెరుగని నిస్వార్థుడు నిత్యం జనం కోసం తపించే జన నాయకుడు నా సారథ్యం సంక్షేమమే కోసమే అంటూ ముందుకు సాగుతున్నాడు మడకశిర ఎమ్మెల్యే ఎంఎస్. రాజు. మడకశిర నియోజకవర్గంలో మునుపెన్నడూ ఎవ్వరూ చేయనటు వంటి అభివ ృద్ధి కార్యక్రమాలను వేగవంతంగా చేస్తూ ప్రజల మన్ననలు పొంద ుతున్నాడు. ఎమ్మెల్యే అంటే ఒక పదవి కాదు అదొక సమాజసేవ ఒక సామా జిక బాధ్యత అని నిరూపించిన నిజమైన నాయకుడు ఎమ్మెల్యే ఎంఎస్ .రాజు. ఆశయంతో ఉన్నవాడికి ఓటు వేసి అవకాశం ఇచ్చామని అభివృద్ధి చేసి చూపిస్తాడు అని అంటున్నారు నియోజకవర్గ ప్రజలు. అసెంబ్లీ ఎన్నికల్లో మడకశిర నియోజకవర్గంలో పోటీచేసి అద్భుత విజయం సాధించాడు. విజ యానంతరం మొదటి ప్రాధాన్యత మడకశిర అభివృద్ధే ధ్యేయంగా ముం దుకు సాగుతున్నాడు. ఇతగాడి అభివ ృద్ధి వైపు అడుగులు ఎందరి ప్రశ్నలకో సమాధానాలు. ప్రజలకు కష్టం వచ్చిందని తెలిస్తే చాలు అర్ధరా త్రైనా సరే



ఆగేదిలేదు ప్రయా ణం చేయవలసిందే సమస్య తీరాల్సి ందే. ఇతని దూకుడు కు సమస్యలు సైతం దరిచేరలేకుండా ఉన్నాయి. గతంలో సమస్య తీర్చా లంటూ తాము తిరిగేవారమని కానీ ఇప్పుడు మీకు ఏమైనా సమస్య ఉందా నేను తీరుస్తా నంటూ అడిగే నాయకుడు దొరికాడంటూ ప్రజలు తమ ఆనం దాన్ని వ్యక్తం చేస్తున్నారు. పూర్వం రాజుల కాలంలో మారు వేశాలలో రాజ్యంలో తిరిగి ప్రజల సమస్యలు తెలుసుకొని పరిష్కరించేవారు. ఇప్పుడు ఇతను సామాన ్యడిలా నైట్ ఫ్యాంటు టీ షర్టు వేసుకొని ప్రజలు రద్దీగా ఉండే ప్రాంతాలలో కాఫీ త్రాగుతూ ప్రజల సమస్యలను తెలుసుకొని వెంటనే అక్క డి నుండే అధికారులకు చరవాణి ద్వారా సమస్యను తెలిపి పరిష్కరించాలంటూ ఆదేశాలిస్తాడు. ప్రజలు తనకు ఓటు వేసి అవకాశం ఇచ్చారని వారి కోసం నేనంటూ ప్రజల కోసం పోరాడుతున్న వ్యక్తి ఎమ్మెల్యే ఎంఎస్.రాజు. పేదవాడి బ్రతుకు కష్టం తెలిసిన ప్రజానాయకుడని, పేదవాడి జీవనశైలి తెలిసిన జన నాయకుడు ఎ ం ఎస్.రాజు కాబట్టే బుళ్లసము ద్రంలో ప్రమాదం జరిగిన వెం టనే కుటుంబానికి రూపా య లు 20000లు, అనంతపు రం లో విలేఖరి మరణిస్తే కుటుంబానికి రూపాయలు 50000 లు, గుడిబండలో అతి సారతో మరణిస్తే వారి కుటుంబాలకు ఒక్కొక్కరికి రూపాయలు 20000లు చొప్పున 9కుటుంబాలకు రూపాయలు 1,80,000లు, రేకుల కుంటలో ఆసుపత్రి ఖర్చులకు రూపాయలు 20000 లు, అనంతపురం నుండి మడకశి రకు రావడానికి అంబు లెన్సుకు రూపాయలు 20000లు, తెలుగు దేశం పార్టీ కార్యకర్తకు ఆసుపత్రి ఖర్చులకు రూపాయలు 300000 లు మడకశిరలో ఇంటింటికి కొళాయి లకు నెలజీతం రూపాయలు 175000లు, పలు గ్రామాల్లో బోర్లు, పలు కాలనీల్లో నీటి ట్యాం కులు అం దించి ఎమ్మెల్యే అనే పదా నికి నిలువెత్తు నిదర్శనంగా నిలి చాడు ఎమ్మెల్యే ఎంఎస్.రాజు. ఎమ్మెల్యే ఎంఎస్. రాజు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పే స్వామి తో కలసి మడకశిర నియోజక వర ్గంలో అభివ ృద్ధిని పరుగులు పెట్టి స్తున్నారని త్వరలో రూపురేఖలు మారిపోతాయంటున్నారు నియోజక వర్గ ప్రజలు. అభివ ృద్ధి విషయంలో ఎక్కడా రాజీపడకుండా తను పాదం మోపా దంటే అక్కడ పరిస రాలు పరిశుభ్రం కావాల్సిందే సస్యశ్యా మలం అవాల్సి ందే. ఎన్నో ఏళ్లుగా పరిష్కారం కానీ ఎన్నో సమస్యలు పరిష్కరించి మడక శిర నియోజకవ ర్గంలో తన కంటూ ప్రత్యేక స్థానాన్ని ఏర్పర చుకొన్నారు. ఇతని మనసు అభివ ృద్ధి కోసం ఆలోచిస్తుంటే మనిషిగా ఇతడు తన శరీరాన్ని కష్టపడుతూ అభివ ృద్ధి కోసం శ్రమిస్తుంటాడు. అభివృద్ధికి నోచు కోని మడకశిరలో ఫిరంగుల భారీ పరిశ్రమ నిర్మాణంకు ఏర్పాట్లు, సోలార్ ప్లాంట్లు ఏర్పాటుకు శ్రీకారం చుట్టారు. ఇలా మడకశిర నియోజకవర్గ ప్రజల అభివృద్ధే ఏకైక లక్ష్యంగా అకుంఠితదీక్షతో ముందుకు సాగుతున్న ఎమ్మెల్యే ఎంఎస్. రాజు ప్రయాణం మనందరి సహకారంతో ముందుకు సాగాలని మన అభివృద్ధి కోసం మనం అతనికి చేయినందిద్దామని నియోజకవర్గ ప్రజలు అంటున్నారు.



బస్టాండ్‌లో సామాన్యుడిలా పేపర్ చదువుతున్న ఎంఎస్.రాజు (దాచిన చిత్రం)

02ATP08_02ATP08.qxd 08-12-2024 PM 11:04 Page 1



## కల్లూరులో కనకదాసు జయంతి వేడుకలు



జ్యోతులు మోస్తున్న మహిళలు

**లేపాక్షి, డిసెంబర్ 8 ప్రభాతవార్త**

మండలంలోని కల్లూరు, నాయనపల్లి గ్రామాల్లో కురుబలు కనకదాసు జయంతి వేడుకలను ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మహిళలు ఉపవాసదీక్షతో ప్రత్యేకంగా అలంకరించిన జ్యోతులను గ్రామ పురవీధుల గుండా ఊరేగింపుగా తీసుకెళ్లి కనకదాసు చిత్రపటం వద్ద అర్పించారు. ఈ సందర్భంగా మహిళలు కనకదాసుకు విశేష పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కురుబ సోదరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కాలినడకన వెంకన్న సన్నిధికి



పాదయాత్రగా వెళుతున్న భక్తులు

**గోరంట్ల, డిసెంబర్ 8 పభాతవార్త**

గోరంట్ల మండలానికి చెందిన పలు గ్రామాల ప్రజలు వైకుంఠవాసుని దర్శనార్థం తిరుమలకు పాదయాత్రగా బయలుదేరి వెళ్లారు. మండలానికి చెందిన రావులపల్లి తాండా, మందలపల్లి, కసిరెడ్డిపల్లి, గోరంట్ల పట్టణానికి చెందిన భక్తులు శనివారం రోజు పాదయాత్రగా బయలుదేరి బాగేపల్లిలోని గడిదం వెంకటేశ్వరస్వామి దేవాలయానికి చేరుకున్నారు. ఉదయం వారు గోవింద నామాలు స్మరిస్తూ పాదయాత్రగా తరలివెళ్లారు.

## వాహనాల తనిఖీలు నిర్వహించిన పోలీసులు



వాహనాల తనిఖీలు నిర్వహిస్తున్న ఎస్ఐ

**గుడిబండ డిసెంబర్ 8 ప్రభాతవార్త**

మండల పరిధిలోని కెఎన్ పల్లి గ్రామంలో ఎస్ఐ రాజ్ కుళ్ళాయప్ప వాహనాల తనిఖీలు నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డు నిబంధనలను అనుసరించి వాహనాలను నడపాలని వాహనదారులకు సూచించారు. అలాగే వాహన రికార్డులను పరిశీలించి రికార్డులు సరిగా లేని వాహనాలకు జరిమానా విధించారు. ఈ కార్యక్రమంలో ఎఎస్ఐ చంద్రశేఖర్ కానిస్టేబుల్స్ మహ్మద్ రఫీక్, చంద్రనాయక్, హేమానాయక్, జగదీష్ నాయక్, తదితర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## మాలధారణ భక్తులకు అన్నదానం



బిక్ష చేస్తున్న అయ్యప్ప భక్తులు

**హిందూపురం టౌన్ డిసెంబర్ 08 ప్రభాతవార్త**

హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ వసుంధరదేవిల పెళ్లిరోజు సందర్భంగా పట్టణంలోని బెంగుళూరు రోడ్డులో వెలసిన శ్రీ అయ్యప్ప స్వామి ఆలయంలో స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు అయ్యప్ప మాలాధారణ భక్తులకు అన్నదానం నిర్వహించారు ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ నాయకులు మాట్లాడుతూ ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ వసుంధర దేవి లకు పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలిపారు వారి పెళ్లి రోజు సందర్భంగా అన్నదాన కార్యక్రమంలో పాల్గొనడం సంతోషంగా ఉందని అన్నారు.

## ఉచితం ముసుగులో ఇసుక ఇతర ప్రాంతాలకు

**అగళి, డిసెంబర్ 8 ప్రభాతవార్త**

ప్రభుత్వం పేదలు ఇల్లు నిర్మించుకోవడంతోపాటు మరుగుదొడ్లు లాంటివి నిర్మించుకోవడానికి ఎలాంటి ఇబ్బందులు ఉండకూడదన్న వారి కష్టాలను చూసి కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఉచిత ఇసుక విధానాన్ని తీసుకొచ్చారు. అగళి మండల పరిధిలో దాదాపు 7 కిలోమీటర్ల విస్తీర్ణంలో సువర్ణముఖి నది ఉంది. ఎగువ ర్పఆంతాల్లో కురిసిన వర్షానికి ఏరులో ఇసుక సంవృద్ధిగా ఉన్నింది. గత రెండు మూడు నెలల్లో దాదాపు 50 శాతం ఇసుకను ఇప్పటికే స్వార్థపరులు మాయం చేశారు. సువర్ణముఖి నది సరిహద్దు గ్రామాల్లో ఉన్నవారు మాత్రం ఇసుకను ఉచితంగా తోలుసుకోవాలన్న నిబంధనలు ఉన్నాయి. కానీ అవేవీ పట్టించుకోకుండా ఇతర మ ండలాల వారు అగళి మండలాల వారితో కలిసి ఇసుకను తవ్వి డంప్ చేసి కర్ణాటక ప్రాంతాలకు తరలిస్తున్నారు. మంచి ఉద్దేశ్యంతో ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఉచిత ఇసుక విధానానికి తూట్లు పొడుతున్నారు. ఒక పద్ధతి ప్రకారం ఇసుకను తీసుకుపోవాలి కానీ నదిలో ఎక్కడ పడితే అక్కడ ఎంతలోతుకైతే అంత లోతు వరకు ఇసుకను తవ్వుతున్నారు. గత 30 ఏళ్లకు రెండేళ్ల క్రితం మాత్రం అగళి చెరువు నిండింది. సువర్ణముఖి నదిలో ఉన్న ఇసుకను అప్పుడు కూడా కొందరు ఇసుకాసురులు కర్ణాటక ప్రాంతాలకు అమ్మ సొమ్ము చేసుకున్నారు. పదుల సంఖ్యలో ఇసుక వ్యాపారులు, రవాణాదారులు బాగుపడ్డారు కానీ వేలాది మంది రైతులు మాత్రం నష్టపోయారు. నదిలో ఇసుకను తోలడం మూలంగా గతంలో మండలంలో వేలాది వక్క చెట్లు, కొబ్బరి చెట్లు, వేలాది బోర్లు, బావులు, పండ్లతోటలు ఎండిపోయాయి. ఉన్న కొద్దిపాటి పొలాలను, చెట్లను వక్క చెట్లను దక్కించుకోవడానికి పదుల సంఖ్యలో బోర్లను తవ్వించినా వాటిలో నీళ్లు పడక ఆ విధంగా కూడా నష్టపోయారు. వెయ్యి నుంచి 1500 అడుగులు తవ్వితేనే అగళి మండలంలో బోర్లలో నీళ్లు పడేవి. ఇప్పుడు కూడా నదిలో ఇసుక సంవృద్ధిగా ఉంటే బోరు బావుల్లో నీళ్లు సంవృద్ధిగా ఉంటాయి. వక్కచెట్లు, పండ్లతోటలు, క ఒబ్బరిచెట్లు, పచ్చగా కలకల లాడుతాయి. ఉన్న ఇసుకను కొందరు స్వార్థ పరులు తవ్వి అమ్ముకుంటే భూ గర్భ జలాలు అడుగంటి మరొక్కసారి బోర్లు, బావులు, వక్క కొబ్బరి చెట్లు, పండ్లతోటలు ఎండిపోయి మరొక్కసారి రైతులు మోసపోకుండా ఇసుకను అవసరమైన మేరకు అవసరం ఉన్నవారికి ఉచితంగా తోలితే ఎలాంటి ఇబ్బందులు ఉండవు. ఆ విధంగా అధికారులు ఆలోచించి క్రమ పద్ధతిలో పేదలకు ఇసుకను ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

## శుభకార్యాలకు హాజరైన టిడిపి ఉపాధ్యక్షులు



చిన్నారులను ఆశీర్వదిస్తున్న దృశ్యం

**అగళి, డిసెంబర్ 8 ప్రభాతవార్త**

రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు, తెలుగుదేశం పార్టీ మడకశిర ఇన్‌చార్జ్ సుడిగాలి పర్యటన చేశారు. వివిధ శుభకార్యాలకు హాజరై వధువరులను ఆశీర్వదించడంతోపాటు చిన్నారుల నామకరణం, గృహ ప్రవేశాలకు హాజరయ్యారు. దొక్కలపల్లి కన్వీనర్ కుమారస్వామి ఇంటిలో ఒక శుభకార్యంతోపాటు ఇరిగేపల్లి కామరాజు ఇంటిలో శుభకార్యంకు హాజరవడంతోపాటు హెచ్‌డి హళ్లి గుండప్ప కూతురు నామకరణానికి హాజరై చిన్నారులను ఆశీర్వదించడంతోపాటు ఆంజినేయస్వామి దేవాలయంలో పూజల్లో పాల్గొని ఆశీర్వచనాలు పొందారు. అదే విధంగా గుడిబండ మండలం మడకశిర మండలంలోని శుభకార్యాలయకు గుండుమల హాజరై వధువరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి ఉమేష్, మాజీ సింగిల్ విండో అధ్యక్షులు శ్రీనివాస్, కన్వీనర్ కుమారస్వామి, క్లస్టర్ ఇన్‌చార్జ్ శివకుమార్, టిడిపి నాయకులు టి పుడి రాజన్న, జయరామ్, కెంచ యాదవ్, తిప్పేస్వామి, మల్లేష్, లింగరాజు, మాజీ ఎంపిపి బసవరాజు, మాజీ సర్పంచు శివలింగప్ప, మూర్తి, కృష్ణరెడ్డి తదితరులు హాజరయ్యారు.

## జాతీయ అవార్డు గ్రహీత మృతికి సంతాపం

**అగళి, డిసెంబర్ 8 ప్రభాతవార్త**



శంకర్‌నారాయణ (ఫైల్‌ఫోటో)

అగళి ఉన్నత పాఠశాలలో గత 15 ఏళ్ల క్రితం గణిత ఉపాధ్యాయుడు (దివంగత శంకర్ నారాయణ)గా పని చేయడంతోపాటు ఒక పక్క వృత్తి, మరోపక్క ప్రవృత్తిని కాపాడుకుని వచ్చిన అగళి మండల కేంద్రంలో ఉన్నతపాఠశాలతోపాటు పదుల సంఖ్యలో పాఠశాలల్లో మొక్కలను నాటించి పర్యవరణాన్ని పరిరక్షించారు. అదే విధంగా ఉమ్మడి జిల్లాలో వారు ఎక్కడ పని చేసినా ఆ పాఠశాలలోనే కాకుండా ఆ మండలంలో విరివిగా మొక్కల పెంపకాన్ని చేపట్టారు. ఉమ్మడి అనంతపురం జిల్లాతోపాటు సత్యసాయి జిల్లాలో వారు పదవి విరమణ తర్వాత గ్రీన్ భారత్ ఫౌండేషన్ సంస్థను స్థాపించి పూర్వ విద్యార్థులను అందులో చేర్పించి పర్యవరణాన్ని పరిరక్షించాలని ఉద్యమానికి శ్రీకారం చుట్టారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలో నేడు విరివిగా మొక్కలు పెంచారంటే అదివారి కృషి చొరవే. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మొక్కల పెంపకాన్ని చూసి పర్యవరణాన్ని పరిరక్షించడాన్ని చూసి జాతీయ పర్యవరణ అవార్డును ప్రదానం చేయడంతోపాటు 25 నేషనల్ అవార్డులను వారు సొంతం చేసుకున్నారు. తన కంఠంలో ప్రాణం ఉన్నంత వరకు పర్యవరణాన్ని పరిరక్షించడానికి, మొక్కలను పెంచడానికి వారి జీవితాన్ని ఫణంగాపెట్టారు. అగళి పూర్వ విద్యార్తులు వారి మృతికి తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేశారు.

## విగ్రహప్రతిష్ఠ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే కార్యదర్శి



ఆలయం అభివృద్ధికి 2 లక్షల విరాళం అందచేస్తున్న దృశ్యం

**చిలమత్తూరు, డిసెంబర్ 8 ప్రభాతవార్త**

మండలంలోని మొరంపల్లి గ్రామంలో వెలసిన శివాలయంలో ఆదివారం నిర్వహించిన విగ్రహప్రతిష్ఠ కార్యక్రమంలో ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ వ్యక్తిగత కార్యదర్శి డాక్టర్ సురేంద్ర ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన పూజల్లో ఆయన పాల్గొన్నారు. అనంతరం ఆలయ కమిటీసభ్యులు అర్చకులు ఆయనను శాలువాతో సత్కరించారు. అలాగే ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ, మండల కన్వీనర్ రంగారెడ్డి ఆధ్వర్యంలో ఆలయం అభివృద్ధికి 2 లక్షల రూపాయల విరాళాన్ని అందచేశారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ రంగారెడ్డి, తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు వడ్డే అంజినప్ప, ఎస్‌సి కార్పోరేషన్ రాష్ట్ర డైరెక్టర్ బేకరి గంగాధర్, గ్రీన్‌పార్క్ నాగరాజు, ఎమ్మెల్యే పిఏ బాలాజీ, వాల్మీకి కార్పోరేషన్ డైరెక్టర్ ఆనంద్, గంగాధర్, హోటల్ చంద్ర, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ మెంబర్ శ్రీదేవి, కొడికొండ బాలాజీ, సోము, నందిశప్ప, మీసేవా సూరి, తెలుగుయువత మల్లికార్జున, డీలర్ సురేష్‌బాబు, విజయ్, వినోద్, హేమంత్‌రాజ్, మొరంపల్లి గ్రామ పెద్దలు, భక్తులు పాల్గొన్నారు.

## జాతీయ వినియోగదారుల వారోత్సవాలను ఘనంగా నిర్వహిస్తాం



సమావేశంలో మాట్లాడుతున్న సురేష్ కుమార్

**పుట్టపర్తి, డిసెంబర్ 8, ప్రభాతవార్త**

జిల్లా వ్యాప్తంగా ఉన్నటువంటి వినియోగదారుల సంఘాలు ఈనెల 18వ తేదీ నుండి 24వ తేదీ వరకు జాతీయ వినియోగదారుల దినోత్సవం పురస్కరించుకుని రాష్ట్ర వినియోగదారుల వ్యవహారాల శాఖ కమిషనర్ వారి ఉత్తర్వుల మేరకు శ్రీ సత్యసాయి జిల్లా నందు వారోత్సవాలను ఘనంగా నిర్వహిస్తామని జిల్లా వినియోగదారుల సంఘాల సమాఖ్య అధ్యక్షులు సురేష్ కుమార్ తెలియజేశారు. ఆదివారం శ్రీ సత్య సాయి జిల్లా కేంద్రమైన పుట్టపర్తిలోని సాయి ఆరామం నందు శ్రీ సత్య సాయి జిల్లా వినియోగదారుల సంఘం సమావేశమై జాతీయ వినియోగదారుల దినోత్సవం నిర్వహించుటకు తగిన ఏర్పాట్లు గురించి చర్చించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా ఆహార భద్రతాధికారి గణేష్ హాజరై మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా వినియోగదారుల సంఘాలు పటిష్టంగా ఉన్నప్పుడే వినియోగదారులకు సరైన సేవలు అందుతాయని, అందుకోసం గ్రామ స్థాయి నుండి వినియోగదారుల సంఘాలు వినియోగదారుల చట్టాలపై అవగాహన పెంపొందించుకోవాలన్నారు. అనంతరం చైర్మన్ సురేష్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఈనెల 18 నుండి 24వ తేదీ వరకు జాతీయ వినియోగదారుల హక్కుల దినోత్సవ వారోత్సవాలను విజయవంతం చేయాలని జాతీయ వినియోగదారుల వారోత్సవాల్లో భాగంగా పాఠశాల మరియు కళాశాల నందు వ్యాసరచన వకృత్వ పోటీలు విద్యార్థులకు నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. వినియోగదారుల సంఘాల నేతలు గ్రామీణ ప్రాంతాల్లో సైతం సమావేశాలు ఏర్పాటుచేసి గ్రామీణ ప్రాంత ప్రజలకు వినియోగదారుల రక్షణకు ఏర్పాటు చేసినటువంటి చట్టాలను వివరించాలని తెలియజేశారు. జిల్లా ఉపాధ్యక్షులు పొల ప్రభాకర్, అన్నదాత రామిరెడ్డి లు మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ప్రతి మండలంలోనూ వినియోగదారుల సేవా కేంద్రాలు ఏర్పాటు చేసేందుకు కృషి చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వెంకటలక్ష్మి, నారాయణమ్మ, పరిగి వెంకటరమణప్ప, గోరంట్ల చలపతి, కుల్లాయప్ప, వెంకటేశులు ,అశుబి , శ్రీరామ్ , రవీంద్ర, తదితరులు పాల్గొన్నారు.

## వరిధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభించిన కాలవ



గజమాలతో కాలువను సన్మానిస్తున్న తెదేపా నాయకులు

**కనేకల్లు, డిసెంబర్ 08 ప్రభాతవార్త**

కనేకల్లు మండల కేంద్రం ఆదర్శభారతి బ్యాంకు నందు వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు లాంచనంగా ప్రారంభించారు. వరి మొదటి 2320 రెండో రకం 2300 ధరతో ప్రభుత్వం కొనుగోలు చేస్తున్నట్లు తెలిపారు. రైతులకు వరి ధాన్యం పట్టుటకు సంచులను కూడా ప్రభుత్వమే అందిస్తుందన్నారు, ఈ సందర్భంగా స్థానిక తెలుగుదేశం నాయకులు రైతులు ఎమ్మెల్యే కాలువ శ్రీనివాసులను పూలమాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో కలేకురినత లాలెప్ప, ఆనందరాజు, అనిల్ చౌదరి, చాంద్ బాషా, కవిటు మాబు, మిల్లు చంద్రశేఖర్ గుప్తా, నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

## యువతకు ఉపాధి ఉద్యోగ అవకాశాలు కల్పించడమే లక్ష్యం

**- 20వేల మందికి ఉద్యోగ అవకాశాల కోసం డిసెంబర్ 13,14 తేదీలలో 200 కంపెనీలతో మెగా జాబ్ మేళా**

**కళ్యాణదుర్గం, డిసెంబర్ 8 ప్రభాతవార్త :**



కళ్యాణదుర్గం నియోజకవర్గం ఎంతో వెనుకబడిన ప్రాంతమని ఉపాధి ఉద్యోగ అవకాశాలు లేక యువతి యువకులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఈ నేపథ్యంలో కళ్యాణదుర్గం నియోజకవర్గం నిరుద్యోగులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా ఈనెల 13 14 తేదీలలో సుమారు 200 కంపెనీలను కళ్యాణదుర్గం ప్రాంతానికి ఆహ్వానించి 20వేల మంది యువతీ యువకులకు ఉద్యోగావకాశాలు కల్పించడమే ధ్యేయంగా మెగా జాబ్ మేళాను నిర్వహిస్తున్నట్లు కళ్యాణదుర్గం ఎమ్మెల్యే సురేంద్రబాబు ప్రకటించారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకునేలా నిరుద్యోగులు ప్రజా వేదికలో గానీ, బూత్ కమిటీ ఇన్చార్జిల వద్ద కానీ, లేదా గూగుల్ లింకులో తమ పేర్లు నమోదు చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఇప్పటికే నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో జిల్లాలోనే ప్రథమంగా కళ్యాణదుర్గం వేదికగా ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు నిష్ణాతులైన బోధనా ఉపన్యాసకులను రప్పించి, డీఎస్సీ కోచింగ్ ఏర్పాటుచేసి వంద రోజులపాటు అన్ని వసతులతో శిక్షణ ఇచ్చిన అంశం రాష్ట్రవ్యాప్తంగా ప్రశంసలు అందుకున్న విషయం పాఠకులకు తెలిసిందే. అంతేకాకుండా అభయ ఫౌండేషన్ సహకారంతో బ్యూటీషియన్, టైలరింగ్, కంప్యూటర్ లాంటి వృత్తి విద్య కోర్సులలో నిరుద్యోగ యువకులకు శిక్షణ ఇచ్చి సబ్సిడీ ధరలతో పనిముట్లను కూడా అందజేసి నిరుద్యోగుల మనసు గెలుచుకున్న అంశం అందరికీ తెలిసిందే. ఇంతటితో ఆగకుండా నియోజకవర్గంలోని యువతకు మెగా జాబ్ మేళా ద్వారా ఎక్కువ మంది యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడానికి మెగా జాబ్ మేళాకు ప్రణాళిక రూపకల్పన చేసినట్లు తెలిపారు. ఈ జాబ్ మేళాలో ఐదవ తరగతి, టెన్త్ క్లాస్, ఇంటర్మీడియట్, గ్రాడ్యుయేట్స్, పోస్ట్ గ్రాడ్యుయేట్స్ , బిటెక్ స్థాయి వరకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు పెద్దఎత్తున సాగుతున్న ప్రయత్నానికి యువత స్పందించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా అందరి చూపు కళ్యాణదుర్గం వైపే ఉందని, కళ్యాణదుర్గం యువత ఈ అవకాశాన్ని సంపూర్తిగా సద్వినియోగం చేసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

**గ్రామాల్లో విస్తృత ప్రచారం :**

కళ్యాణదుర్గం కేంద్రంగా నిర్వహించ తలపెట్టిన మెగా జాబ్ మేళా ప్రతి నిరుద్యోగికి చేరవేసే ఉదేశ్యంతో గ్రామ గ్రామాన ఊరువాడ తెలుగుదేశం పార్టీ గ్రామ ఇంచార్జులతో పాటు సోషల్ మీడియా వేదికగా విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నారు. ఈనెల 13 14 తేదీలలో కళ్యాణదుర్గం పట్టణము దొడగట్ట రోడ్డు లోని జ్ఞాన భారతి విద్యాసంస్థల ప్రాంగణంలో మెగా జాబ్ మేళాను నిర్వహిస్తున్నట్లు జోరుగా ప్రచారం చేస్తున్నారు. ప్రతి నిరుద్యోగికి ఉద్యోగం రావాలన్న ఏకైక లక్ష్యంతో చేస్తున్న ఈ ప్రయోగానికి నిరుద్యోగులు స్పందించి సద్వినిగం చేసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## ఆలయానికి రూ.10 వేలు విరాళం



ఆనంద్‌ను కలిసిన కమిటీ సభ్యులు

**హిందూపురం డిసెంబర్ 8 ప్రభాతవార్త**

పట్టణంలోని సడ్లపల్లి లో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ ఆంజనేయస్వామి దేవాలయానికి వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ ఆనంద్ పదివేల రూపాయలను విరాళంగా అందజేశారు. కమిటీ సభ్యులు వెంకటేష్ రెడ్డి, రాజశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## చిరుత సంచారంతో భయాందోళలు

**గుడిబండ డిసెంబర్ 8 ప్రభాతవార్త:**

గుడిబండ గ్రామ సమీపంలో ఉన్న కొండలో గత కొంత కాలంగా చిరుత సంచారం అధికమైంది. గత రెండు సంవత్సరాలుగా చిరుత సంచారంతో మండలంలోని పలు గ్రామాలలో మేకలు, గొర్రెలు, పశువులు తదితర మూగజీవులపై చిరుత దాడి జరుగుతూనే ఉంది ఈ విషయం పత్రికలలో కూడా ప్రచురితమైంది. కానీ అటవీ శాఖ అధికారులు వన్యప్రాణుల బారినుండి మూగజీవాలను కాపాడటంలో పూర్తిగా విఫలమైనట్లు గుడిబండ గ్రామ ప్రజలు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ క్రమంలో శనివారం రాత్రి గుడిబండ గ్రామానికి చెందిన శ్రీరామప్ప ఇంటి ఆవరణంలో తాను పెంచుకున్న కుక్కపై సుమారు రాత్రి పది గంటల సమయంలో చిరుత దాడి చేసిందని ఆయన తెలిపారు. ఈ క్రమంలో మా గ్రామం కొండకు అనుకొని ఉండడం వల్ల తరచూ చిరుత గ్రామంలో సంచరిస్తుంటే అటవీ శాఖ అధికారులు తూతూ మంత్రంగా పర్యటించి అవగాహన కలిగిస్తున్నట్లు ఫోటోలకు ఫోజులు ఇచ్చి వెళ్లిపోతున్నారని ఆయన ఆరోపించారు. ఈ విషయంపై శనివారం రాత్రి అటవీ శాఖ అధికారులకు సమాచారం అందిస్తే ఉదయం పర్యటించి ప్రజలకు అవగాహన నిర్వహిస్తున్న సందర్భంలో ప్రజలపైనే ఎదురుదాడికి దిగారని అన్నారు. విషయం తెలుసుకున్న స్థానిక సర్పంచ్ కరుణాకర్ గౌడ్ అటవీ శాఖ అధికారులతో మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అడవిలో జీవిస్తున్న చిరుత, ఎలుగుబంటి తదితర వన్యప్రణాలను కాపాడేందుకు వాటి బారి నుండి ప్రజలను, పెంపుడు జంతువులను రక్షించడానికి అటవీశాఖ అధికారులకు లక్షల్లో ఖర్చు చేస్తుందని మీ కుటుంబాలకు భరోసాగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అధిక మొత్తంలో నెలసరి జీతం చెల్లించడంతోపాటు అనేక సదుపాయాలు కల్పిస్తుందని అటవీ శాఖ అధికారులకు తెలిపారు ఈ క్రమంలో ఇదే విషయంపై ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ సంజీవరాయుడు ను విచారణ కోరగా ఆయన మాట్లాడుతూ గుడిబండ గ్రామం కొండ ప్రాంతం కావడంతో చిరుత సంచారం జరుగుతున్న విషయం వాస్తవమేనని సిబ్బంది కొరతతో ఇలాంటివి జరుగుతున్నాయని అన్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి వన్యప్రాణుల బారినుండి ప్రజలను రక్షించడానికి చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

### వికలాంగుల సర్టిఫికెట్ కోసం

## రెండు సంవత్సరాల పోరాటం



అక్కలప్ప ఇంటి వద్దకే సదరం సర్టిఫికెట్ అందజేస్తున్న టిడిపి నాయకులు

**కళ్యాణదుర్గం రూరల్ డిసెంబర్ 8 ప్రభాతవార్త**

కళ్యాణదుర్గం మండలం బోరంపల్లి గ్రామానికి చెందిన కురుబ రామాంజినేయులు జనవరి 2022 సంవత్సరం లో యాక్స్ డెంట్ జరిగి కుడి కాలు పూర్తిగా డ్యామేజ్ అయింది. నడవలేని స్థితిలో ఉన్నాడు. సదరం సర్టిఫికెట్ కోసం దరఖాస్తు చేసుకున్నాడు. ఎన్ని సార్లు అస్పత్రి, సచివాలయాలు చుట్టూ తిరిగిన ఫలితం రాలేదు. ప్రజావేదిక వద్ద అప్పట్లో దరఖాస్తు చేసుకున్న అప్లికేషన్ పెట్టి ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు కి విన్నవించారు. స్పందించిన ఎమ్మెల్యే సంబంధిత అధికారులతో మాట్లాడి సదరం సర్టిఫికెట్ రెండు రోజుల్లో జారి అయ్యేలా చూసారు. ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు ఆదేశాలతో స్థానిక గ్రామ టిడిపి నాయకులు ఉప సర్పంచ్ కురుబ మల్లికార్జున, మారెప్ప, రంగారెడ్డి, యూ.రామాంజినేయులు, గ్రామ అధ్యక్షులు చాకలి వెంకటేశులు, మీసేవ బాబు ముదేప్పగారి ఉమేష్, టిడిపి నాయకులు ఇంటి వద్దకె సదరం సర్టిఫికెట్ అందజేశారు. బాధిత కుటుంబం ఎమ్మెల్యే అమిలీనేని సురేంద్ర బాబుకి కృతజ్ఞతల తెలిపారు.

## అధికారులు మారినా బోర్డులో మారని పేర్లు




నేమ్ బోర్డులో ఆర్డీవో పేరు మార్చని దృశ్యం

**బ్రహ్మసముద్రం డిసెంబర్ 8 ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయంలో అధికారుల నిర్లక్ష్యం ఆర్డిఓ నిశాంత్ రెడ్డి బదిలీ అయ్యి వెళ్లిపోయిన అధికారి పేరు తాసిల్దార్ కార్యాలయంలో మార్చని అధికారులు కార్యాలయానికి వచ్చిన ప్రజలు అధికారుల ను సూచించే బోర్డులో రెవెన్యూ డివిజన్ అధికారి పేరు మార్చక పోవడం అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనం రెవెన్యూ డివిజన్ అధికారులు ఇద్దరు మారిన తాసిల్దార్ కార్యాలయంలో మాత్రం రెవెన్యూ డివిజన్ అధికారి పేరు నిశాంత్ రెడ్డి పేరు అలాగే ఉంచారు నిత్యం కార్యాలయంకు వచ్చే అధికారులకు ఇది కనపడదా అని ప్రజలు వాపోతున్నారు

## కేజీబీవీలో విద్యార్థులకు రక్షణ కరువు



కూలిన ప్రహరీ గోడ

**బ్రహ్మసముద్రం డిసెంబర్ 8 ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల వసతి గృహంలో గత 30 రోజుల ముందు ప్రహరీ గోడ కూలి 30 రోజులు కావస్తున్న దాని నిర్మాణం కోసం చేపట్టాల్సిన పనులు అడ్డుగా ఉన్న చెట్లను తొలగించి 20 రోజులు కావస్తున్నా ప్రహరీ గోడ నిర్మాణ పనులు చేపట్టకపోవడంపై పలు విమర్శలు వినిపిస్తున్నాయి విద్యార్థులకు రక్షణగా ఉన్న ప్రహరీ గోడ కూలి 30 రోజులు కావస్తున్న అధికారులు దానిని నిర్మాణం చేపట్టకుండా తడకలతో కూలిన ప్రహరీ గోడకు అడ్డుగా ఉంచారు సుమారు వందల మంది విద్యార్థులు విద్యను అభ్యసించుచున్న విద్యార్థులకు రక్షణయేదని విద్యార్థుల తల్లిదండ్రులు వాపోతున్నారు ఇప్పటికైనా అధికారులు స్పందించి ప్రహరీ గోడ నిర్మాణం చేపట్టి ప్రహరీ గోడ ఎత్తును పెంచి విద్యార్థులకు రక్షణ కల్పించాలని కోరుచున్నారు.

## నియోజకవర్గ మైనార్టీ అధ్యక్షులుగా దాదు

**కంబదూరు, డిసెంబర్ 8 ప్రభాతవార్త**



దాదు

కళ్యాణదుర్గం నియోజకవర్గం వైసిపి మైనార్టీ అధ్యక్షుడిగా కంబదూరు ఎస్.దాదు నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తన ఎంపికకు సహకరించిన మండల వైసీపీ నాయకులకు, సమన్వయ కర్త తలారి రంగయ్యకు కృతజ్ఞతలు తెలిపారు. రానున్న రోజుల్లో వైసీపీ అధినేత జగన్ అడుగుజాడల్లో నడుస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని పేర్కొన్నారు. వైసీపీ అనుబంధ విభాగాల్లో 29 మంది తాలూకు అధ్యక్షులుగా ఎన్నుకున్నారు.

## ఘనంగా కేశఖండన కార్యక్రమం



కేశఖండన కార్యక్రమంలో చిన్నారిని ఆశీర్వదిస్తున్న వాల్మీకి సంఘం సభ్యులు.

**డి.హిరేహాళ్, డిసెంబర్ 08 ప్రభాతవార్త:**

రాయదుర్గం నియోజకవర్గం వాల్మీకి సంక్షేమ సేవా సమితి అధ్యక్షులు నాయకుల బండి క్రిష్టప్ప, బొమ్మనహాళ్ మండల వాల్మీకీ సంఘ:ం అధ్యక్షులు నాయకుల వన్నప్ప దంపతుల ఆహ్వానం మేరకు మనవడు చిన్నారి గర్విక్ కృష్ణ సాయి కేశఖండన వేడుకల్లో ఆసేవా సమితి ఉపాధ్యక్షుడు మలకన్న సభ్యులతో కలిసి చిన్నారిని ఆశీర్వదించారు. ఈ శుభ కార్యక్రమంకు రాయదుర్గం నియోజకవర్గం వాల్మీకి సంక్షేమ సేవా సమితి సభ్యులతో పాటు బొమ్మనహాళ్ మండలం వాల్మీకి సంఘం సభ్యులు పాల్గొని చిన్నారని ఆశీర్వదించారు. వేడుకలకు ముందు నియోజకవర్గంలో వాల్మీకి సంక్షేమసేవా సమితి అధ్యక్షుడు, బొమ్మనహాళ్ మండలం వాల్మీకి సంఘం అధ్యక్షుడు సభ్యులందరితో కలిసి ఆంజినేయస్వామివారికి పూజలు నిర్వహించారు. స్వామివారి ఆశీర్వాదం అనంతరం ఆ సేవా సమితి కోశాధికారి నాయకుల బండి చంద్రశేఖర్, సహాయ కార్యదర్శి నారాయణస్వామి, సహాయకోశాధికారి పైతోట రఘు, సభ్యులు, మిత్రులతో కలిసి కేశఖండన కార్యక్రమంలోపాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆ సేవా సమితి న్యాయ సలహాదారుడు రవిచంద్ర, ప్రధాన సలహాదారుడు తలారి రాజప్ప, మీడియా సలహాదారుడు తలారి మల్లయ్య, బోయ వెంకటేశులు, బోయపాటి ప్రకాష్, రాముడు, సభ్యులు అజయ్‌టైలర్ రఘు, సిద్దలింగప్ప, నాయకుల మేస్త్రి మారెన్న, కోడంగల్ రుద్ర, సోమశేకర్, లక్ష్మినారాయణ, దివాకర్, రాముడు, మిత్రులు గాజుల బీమరాజులు, వడ్డే వెంకటేశులు, లక్ష్మినారాయణ, హమాలి యూనియన్ సంఘం ఉపాధ్యక్షుడు గొల్ల నాగరాజు, దేవేంద్రప్ప, ఆంజినేయులు, తదితరులు పాల్గొన్నారు.

# నల్లగుంట శ్రీ అభయ ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ట ధ్వజస్థంభ ప్రతిష్ట.



విగ్రహ ప్రతిష్టకు అన్ని ఏర్పాట్లు చేస్తున్న ఆలయ అధ్యక్షులు గ్రామ ప్రజలు

తనకల్లు, డిసెంబర్ 08 ప్రభాతవార్త:
మండల పరిధిలోని నందిగా నిపల్లి గ్రామంలో వెలసియున్న నల్లగుట్ల శ్రీ అభయ ఆంజనే యస్వామి ప్రతిష్ట మరియు ధ్వజ స్థంభం ప్రతిష్ట జరుగు నని ఆలయ ధర్మకర్త నరసిం హులు, గ్రామ ప్రజలు తెలిపా రు. 9-12-2024 సోమవారం నుండి అఖండ దీపారాధన, గంగపూజ, పూర్ణకుంభ స్వాగతం, గౌరీ గణపతి పూజ 11వ తేదీ బుధవారం వరకు కార్యక్రమాలు నిర్వహిం చబడునని కావున భక్తాదులందరూ విచ్చేసి పై కార్యక్రమాలలో పాల్గొనాలని స్వామివారి కృపకు పాత్రులగుదురని వారు కోరారు. బుధవారం స్వామి ఆలయం వద్ద సాంస్కృ తిక కార్యక్రమంలో అన్న సంతర్పణ నిర్వహించబ డునని ఈ కార్యక్రమంలో నందిగామ పల్లి గ్రామ ప్రజలు మరియు భక్తా దులు ఆలయ ధర్మకర్తలు పాల్గొన్నారు.

## కోడిపందేలరాయుళ్ల అరెస్ట్



ముద్దాయిలను చూపుతున్న ఎస్ఐ రాజశేఖం

ముదిగుబ్బ, డిసెంబర్ 8 ప్రభాతవార్త
మండలంలోని పట్నం పోలీసుస్టేషన్ పరిధిలోని టిఎన్ పాళ్యం గ్రామ శివారులో కోడిపందేలు ఆడుతున్న సమాచారం మేరకు ఎస్ఐ రాజశేఖర్ సిబ్బందితో కలిసి దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో రెండు కోళ్లు, 4 బైకులు, 3060 రూపాయల నగదు స్వాధీనం చేసుకుని 5 మంది జూద రులను అదుపులోకి తీసుకుని వారిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

## ఇసుక ట్రాక్టర్లు సీజ్

ముదిగుబ్బ, డిసెంబర్ 8 ప్రభాతవార్త
ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమంగా తరలిస్తున్న 3 ఇసుక ట్రాక్టర్లను ఆదివారం సీజ్ చేసినట్లు సిఐ శివరాముడు తెలిపారు. ప్రతిరోజు అక్రమంగా ఇసుక తరలిస్తున్నారన్న సమాచారం మేరకు అటువంటి వారిపై ప్రత్యేక నిఘా వుంచామని రెవెన్యూ పరిధిలో తహశీల్దార్ ఆదేశాల మేరకు ఇసుక ట్రాక్టర్లను సీజ్ చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ప్రభుత్వం ఇసుకకు అనుమతి ఇచ్చేవరకు ఎవరూ ఇసుకను అక్రమంగా తరలించరాదని అక్రమంగా తరలించేవారిపై విజిలెన్స్, రెవెన్యూ, పోలీసులు ప్రత్యేక నిఘా వుంచడం జరిగిందన్నారు. ఇసుక అక్రమంగా తరలించే వారిపై కేసులు నమోదు చేసి ట్రాక్టర్లను సీజ్ చేసి కోర్టుకు హాజరు పరుస్తామని సిఐ తెలిపారు.

# గుత్తి మండలంలో రెవెన్యూ సదస్సుల షెడ్యూల్



తహశీల్దార్ దాసరి ఓబులేసు

గుత్తి, డిసెంబర్ 8 ప్రభాతవార్త
రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మంగా చేపట్టిన రెవెన్యూ సదస్సులో భాగంగా జిల్లా అధికారుల ఆదేశాల మేరకు షెడ్యూల్‌లో స్వల్పంగా మార్పులు చేసినట్లు తహశీల్దార్ దాసరి ఓబులేసు తెలిపారు. ఈ మేరకు ఈనెల 10న పెద్దొడ్డి, 11న ఎర్రగుడి, బ్రాహ్మణపల్లి, 12న ఊబిచెర్ల, 13న మామదూరు, 17న గుత్తి, 18న చెట్నేపల్లి పరిధిలో గ్రామసభలు నిర్వహిస్తామన్నారు. అదేవిధంగా 19న కొత్తపేట, 20న గాంధీనగర్, అనగానదొడ్డి, 21న బేతాపల్లి, 27న కరిడికొండ, 28న జక్కలచెరువు, 31న తొండపాడు, జనవరి 3న బసినేపల్లి, 4న తుర్కపల్లి, రజాపురం, 7న ఈశ్వరపల్లి, అబ్బేదొడ్డి, 8న ధర్మాపురం, మార్నేపల్లి, 9న ఊటకల్లు గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తామన్నారు. ఈ రెవెన్యూ సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలని తహశీల్దార్ కోరారు.

## పురుగులమందు సేవించి వ్యక్తి ఆత్మహత్య



మృతి చెందిన గోపాల్

గుత్తి, డిసెంబర్ 8 ప్రభాతవార్త
పట్టణంలోని కర్నూల్‌రోడ్డులో నివాసం వుంటున్న గ్యాస్ గోపాల్ (52) అనే వ్యక్తి పురుగులమందు సేవించి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. కుటుంబంలో నెలకొన్న కలహాల కారణంగా ఇతను రెండు రోజుల క్రితం క్రిమిసంహారకమందు సేవించి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. చికిత్స పొందుతూ ఆదివారం తెల్లవారుజామున మృతి చెందాడు. ఈ సంఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## అక్రమ కట్టడాలను తొలగించండి.

నల్లచెరువు, డిసెంబర్ 08 ప్రభాతవార్త:
నల్లచెరువు మండలంలోని వీవర్స్ కాలనీలో కొందరు రో డ్డుకి ఇరువైపులా రోడ్డు స్థ లం దాదాపు 7అడుగుల ఆక్ర మిం చుకొని కట్టడాలు నిర్మిం చారని దీంతో రహదారిలో వర్షం నీరు నిలిచి అధ్వాన్న స్థితిలో మా రుతోందని, అదే విధంగా రోడ్డుకు మధ్యలో కరెంటు స్థం బాలు ఉండడంతో కాలనీలోకి రాకపోక లకు అత్యవసర వాహనాలకు కూడా వెళ్ల లేని పరిస్థితి ఉందని కాలనీ వాసులు నానా ఇబ్బందులకు గురవుతు న్నామని ఆవేదన వ్యక్తం చేశారు. సంబంధిత అధికారులు, పర్యవేక్షించి అక్రమ కట్టడాలను రోడ్డు సమస్యను పరిష్కరించాలని కాలనీ వాసులు కోరారు.



వీవర్స్ కాలనీ మధ్యలో ఉన్న విద్యుత్ స్థంభం



వీవర్స్ కాలనీ రోడ్డు దుస్థితి

## పాములరాయిలో ఘనంగా అయ్యప్ప స్వామి గ్రామోత్సవ వేడుకలు



అయ్యప్ప స్వామి గ్రామోత్సవం నిర్వహిస్తున్న దృశ్యం

అనంతపురం రూరల్, డిసెంబర్ 08 ప్రభాతవార్త:అనంత రూరల్ మండలం సోములదొడ్డి పంచాయితీ పాములరాయి లో అయ్యప్పస్వామి గ్రామోత్స వ వేడు కలు అయ్యప్పస్వామి మాల, వివిధ స్వాముల మాల ధరించిన స్వాములు ఆదివారం భక్తి శ్రద్దలతో ఘనంగాని ర్వహించారు. ఈ సందర్భంగా గురుస్వా ములు మాట్లాడుతూ గత కొన్ని సం వత్సరాలుగా గ్రామంలో డిసెంబర్ మొ దటి వారంలో అయ్యప్పస్వామి గ్రామోత్స వంనునిర్వహించడం జరుగుతుం దని అయ్యప్పస్వామి విగ్రహాలను రథంలో ఉంచి గ్రామంమొత్తం అయ్య ప్పస్వామి మాల, వివిధ రకాల స్వాముల మాలలు దరించిన స్వాములతో కలసి భజనాలు చేస్తు గ్రామంలో తిరిగి అయ్యప్పస్వామి గ్రామోత్స వంను ఘనంగా నిర్వహించుకోవడం జరుగుతుందన్నారు. ఈ గ్రామోత్సవంలో చిన్నారి పిల్లలు స్వామి రథం ముందు దీపాలు పట్టుకుని ముందుకు సాగడం జరుగుతుందన్నారు. ఊరేగింపు ఆనంతరం అంజ నేయస్వామి దేవాలయం సమీపంలో గ్రామ ప్రజలకు అన్నదానం చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు, వివిధ మాల ధరించిన స్వాములు, చిన్నపిల్లలు, గ్రామ ప్రజలందరూ పాల్గొన్నారు.

## ప్రభుత్వాసుపత్రిలో అన్నదాన కార్యక్రమం



భోజనం వడ్డిస్తున్న దృశ్యం

తాడిపత్రిటౌన్, డిసెంబర్ 8 ప్రభాతవార్త
తాడిపత్రి పట్టణంలోని ప్రభుత్వాసు పత్రిలో ఆదివారం దిమ్మగుడి సేవాట్రస్ట్ ఆధ్వర్యం లో అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. సేవాకార్యక్ర మాల్లో భాగంగా ఆసుపత్రిలోని రోగులకు అన్న దాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి నట్లు ట్రస్ట్‌చైర్మన్ దిమ్మగుడి కృష్ణారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## మత పరమైన కులగణన ఆపాలి

డి.హీరేహాళ్, డిసెంబర్ 08 ప్రభాతవార్త



మాట్లాడుతున్న లోకేష్

అంగన్వాడీ కేంద్రాలల్లో మైనార్టీ మతపరమైన కుల గణన లెక్కల సేకరణను తక్షణమే ఆపాలని సిపిఎం మండల కార్యదర్శి ఎన్.లోకేష్ ఓ ప్రకటన ద్వారా డిమాండ్ చేశారు. ఆదివారం డి.హీరేహాళ్ మండల కేంద్రంలోని సిపిఎం కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ముస్లిం, క్రిస్టియన్, మైనార్టీ చిన్నారుల గణంకాలు 2014 నుండి 2025వరకు పుట్టిన వారి వివరాలు అంగన్వాడీ కేంద్రాలల్లో చేరిన వారి నిష్పత్తి సేకరించి 24గంటల్లో పంపాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేయడానికి సీపీఎం పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఐసిడిఎస్ శాఖ జారీ చేసిన ఆదేశాల మేరకు ఉద్దేశం ఏమిటో, ఏ లక్ష్యం కోసం సేకరిస్తున్నారన్న సమాచారం తెలపకుండా గుట్టుగా వివరాలని ఆదేశించడం పలు అనుమానాలకు దారి తీస్తుందని ఆయన చెప్పారు. ఇలాంటి వివరాలను బహిరంగంగా ప్రకటించి పారదృకంగా నిర్వహించాలని సిపిఎం డిమాండ్ చేస్తోందని ఆయన తెలిపారు. ఒక వైపు కుల గణన చేయాలని సిపిఎం సహా అనేక ప్రతిపక్షాలు డిమాండ్ చేస్తున్నా ప్రభుత్వం మరోవైపు గుట్టుచప్పుడు కాకుండా రాజ్యాంగ విరుద్దంగా మత పరమైన వివరాలు సేకరించడం వెనుక ఎజెండా ఏమిటో ప్రభుత్వం వివరణ ఇవ్వాలని సిపిఎం నిలదీస్తోందన్నారు. తక్షణమే ఈ లెక్కల సేకరణ ఆపాలని సిపిఎం పార్టీ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

## 18ఏళ్లుగా కాలనీలో ఉంటున్నా సిమెంట్ రోడ్డు కూడా వేయలేరా

కణేకల్లు, డిసెంబర్ 08 ప్రభాతవార్త



తమ సమస్యలను విన్నవించుకొంటున్న కాలనీ వాసులు

కణేకల్లు మండల పరిధిలోని బ్రహ్మసముద్రం గ్రామంలో నూతనంగా నిర్మించుకున్న కాలనీలలో సిసిరోడ్లు నిర్మించారు కానీ 18 సంవత్సరాలుగా ఉండే కాలనీలో సిసి రోడ్ల నిర్మాణం చేపట్టక పోవడం బాధాకరమని ఆ కాలనీ వాసులు ఆవేదన వ్యక్తం చేశారు. ఆ కాలనీ వాసులు పెద్దలు స్థానిక ఎమ్మెల్యే క్షేత్రస్థాయిలో చేసి ఆ వీధికి రోడ్డు వేసేలా చర్యలు తీసుకోవాలని ఆ వీధి వాసులు కోరుతున్నారు. గత 18సంవత్సరాలుగా నివసిస్తున్న ఓ కాలనీ పై వివక్ష చూపుతూ, జనసంద్రోహం లేనిచోట్ల వారికి అనుకూలంగా ఉన్నవారికి మాత్రం రోడ్లు వేశారని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇక్కడే కాకుండా ఆ గ్రామంలో పలుచోట్ల కూడా డ్రైనేజీ, సిసిరోడ్లు లేక చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నా స్థానిక నాయకులు మాత్రం వాటినేమీ పట్టించుకోకుండా వారికి ఇష్టం వచ్చిన చోటు గతంలో లోకేషన్(జియోట్యాగ్) చేశారని సమాచారం. కావున స్థానిక ఎమ్మెల్యే మా గ్రామం పై చొరవ చూపి మరికొన్ని సిసిరోడ్లు, డ్రైనేజీల ఏర్పాటుకు చర్యలు చేపట్టేందుకు ప్రత్యేక చొరవ చూపాలని ఓ కాలనీవాసులు, గ్రామ ప్రజలు కోరుతున్నారు.

## గుడి నిర్మాణాన్ని రాజకీయం చేయవద్దు

రాయదుర్గం, డిసెంబర్ 08 ప్రభాతవార్త:



రాయదుర్గం పట్టణ చివరిలో గొల్లపల్లి గ్రామానికి వెళ్ళే రహదారిలో కొండ పోరంబోకు ప్రాంతాన్ని అయ్యప్ప స్వామి దేవాలయం కొరకు ముళ్ళ కంపలను తొలగించి శుభ్రం చేశామని అయ్యప్ప మాలధారులు తెలిపారు, బీఎస్పీ పార్టీ చిందనూరు నాగరాజు ఎమ్మెల్యే కాల్వ శ్రీనివాసుల పై అనుచిత వ్యాఖ్యలు, అబద్దాలు మోపడం తగదని నిజాలు తెలుసుకొని మాట్లాడాలన్నారు. రాయదుర్గం పట్టణంలో గత కొన్ని ఏళ్ళుగా అయ్యప్ప స్వామి దేవాలయం నిర్మాణానికి సహకరించలేదని సమాచారం మేరకు ఒక కొండ పోరంబోకు ప్రాంతాన్ని అయ్యప్ప స్వామి గుడి నిర్మాణం కొరకు చదును చేసుకున్నామని అయ్యప్ప స్వామి గుడి నిర్మాణానికి కూడా కొంతమంది రాజకీయ నాయకులు మట్టి దందా, కబ్జాలు అంటూ ఆరోపణలు చేయడం తగదని హితవు పలికారు, కొండ పోరంబోకు ప్రాంతం కేవలం అయ్యప్ప స్వామి దేవాలయం కొరకు మాత్రమే చదును చేస్తున్నామని ఇందులో ఎమ్మెల్యే కాల్వ శ్రీనివాసులు కు కుటుంబీకులకు సంబంధంలేదని అయ్యప్ప మాల ధారలు చందాల ద్వారా నగదు సమకుర్చీ దేవాలయం కొరకు పరిసర ప్రాంతాన్ని చదును చేస్తున్నామన్నారు.

## గర్బవతులు తమ పేర్లను రిజిస్ట్రేషన్ చేసుకోవాలి



గర్బవతులకు, బాలింతలకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం

రాయదుర్గం, డిసెంబర్ 08 ప్రభాతవార్త:
ప్రతి గర్బవతి మూడు నెలల లోపల తమ పేరన్లను రిజిస్ట్రేషన్ చేసుకోవాలని, దీనివల్ల గర్బ వతులకు కలిగే దుష్పరిమానా లను ప్రాథమిక దశలోనే అడ్డుకోవచ్చని హెల్త్ సెక్రటరీలు విజయలక్ష్మి, పవిత్ర, తులసి, ప్రమీల, సరలబాయి తదితరులు పేర్కొన్నారు. ఆదివారం పట్టణంలోని శాంతినగర్‌లో ఉన్న 1,2,3వ సచివాలయ పరిధిలోని హెల్త్ సెక్రటరీల ఆధ్వర్యంలో గర్బవతులకు, బాలింతలకు అవగాహన సదస్సును నిర్వహించారు. గర్బవతులు, బాలింతలు ఆకూరలు, కూరగాయలు వంటి మంచి పౌష్టికాహారం తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలలో ఆషా కార్యకర్తలు మారెక్క, పవిత్ర, ఈశ్వరమ్మ, గర్బవతులు, బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అయ్యప్ప స్వామి గ్రామోత్సవ వేడుకలు



అయ్యప్ప స్వామి గ్రామోత్సవం నిర్వహిస్తున్న దృశ్యం.

అనంతపురం రూరల్, డిసెంబర్ 08 ప్రభాతవార్త
అనంత రూరల్ మండలం లో అయ్యప్పస్వామి గ్రామోత్సవ వేడుకలు అయ్యప్పస్వామి మాల, వివిధ స్వాముల మాల ధరించిన స్వాములు ఆదివారం భక్తి శ్రద్దలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గురుస్వాములు మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా గ్రామంలో డిసెంబర్ మొదటి వారంలో అయ్యప్పస్వామి గ్రామోత్సవంనునిర్వహించడం జరుగుతుందనిఅయ్యప్పస్వామి విగ్రహాలను రథంలో ఉంచి గ్రామం మొత్తం అయ్యప్పస్వామి మాల, వివిధ రకాల స్వాముల మాలలు దరించిన స్వాములతో కలసి భజనాలు చేస్తు గ్రామంలో తిరిగి అయ్యప్పస్వామి గ్రామోత్సవంను ఘనంగా నిర్వహించుకోవడం జరుగుతుందన్నారు. ఈ గ్రామోత్సవంలో చిన్నారి పిల్లలు స్వామి రథం ముందు దీపాలు పట్టుకుని ముందుకు సాగడం జరుగుతుందన్నారు. ఊరేగింపు ఆనంతరం అంజనేయస్వామి దేవాలయం సమీపంలో గ్రామ ప్రజలకు అన్నదానం చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు, వివిధ మాల ధరించిన స్వాములు, చిన్నపిల్లలు, గ్రామ ప్రజలందరూ పాల్గొన్నారు.

## అంబేద్కర్ గురుకులంలో నిరుపయోగంగా ప్యూరిఫైడ్ వాటర్ ప్లాంట్




నిరుపయోగంగా వదిలేసిన ప్యూరిఫైడ్ వాటర్ ప్లాంట్

ఉరవకొండ, డిసెంబర్ 8 ప్రభాతవార్త
పట్టణంలోని శివరామిరెడ్డి కాలనీలోగల లక్షలాది రూపాయలు విలువచేసే ప్యూరిఫైడ్ వాటర్ ప్లాంటు నిరుపయోగంగా మారింది. గురుకులంలోని విద్యార్థినులకు శుద్ధ తాగునీటిని అందించాలన్న ఉద్దేశంతో గత ప్రభుత్వం మనబడి నాడు-నేడు కింద 2020లో గురుకులానికి ప్యూరిఫైడ్ వాటర్ ప్లాంటును అందించింది. అయితే తొలినాళ్లలో వాటర్ ప్లాంటును నియోగించుకోగా ఇటీవలి కాలంలో వృధాగా వదిలివేయడం విమర్శలకు తావిస్తోంది. ఉన్న సౌకర్యాన్ని వినియోగించుకొని విద్యార్థినులకు శుద్ధ తాగునీటిని అందించకపోవడం సరైంది కాదని విద్యార్థినుల తల్లిదండ్రులు వాపోతున్నారు. అధికారులు వెంటనే స్పందించి ప్యూరిఫైడ్ వాటర్ ప్లాంటును వినియోగంలోకి తీసుకురావాలని వారు కోరుతున్నారు.

## 11న వేణుగోపాలస్వామి ఆలయంలో భగవద్గీత జయంతి వేడుకలు




వేణుగోపాలస్వామి ఆలయం

ఉరవకొండ, డిసెంబర్ 8 ప్రభాతవార్త
పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల వెనుక వైపున, జాతీయ రహదారికి పక్కనగల వేణుగోపాలస్వామి ఆలయంలో స్వస్తిశ్రీ క్రోధినామ సంవత్సరం మార్గశిర శుద్ధ ఏకాదశి ఈనెల 11వ తేదీన బుధవారం భగవద్గీత జయంతి వేడుకలు జరుగుతాయని వేణుగోపాలస్వామి ఆలయ కమిటీ తెలిపింది. ఉదయం 6 గంటల నుండి పట్టణ వీధుల్లో గీతా జయంతి ర్యాలీ జరుగుతుందన్నారు. అనంతరం ఆలయంలో హోమం, సంపూర్ణ గీతాపారాయణం, మహాత్ముల ప్రవచన కార్యక్రమాలు జరుగనుండగా గవిమఠం ఉత్తరాధికారి డాక్టరు కరిబసవరాజేంద్ర మహాస్వామి, శంకర్‌రెడ్డి, ఓంకార స్వామి ముఖ్య అతిథులుగా హాజరవుతారన్నారు. ఈనెల 1వ తేదీన ఎస్.కె.ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన భగవద్గీత పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను ప్రదానం చేయడం జరుగుతుందని వివరించారు.

## భగవద్గీత శ్లోకాల పోటీలు



బహుమతులు అందుకున్న విద్యార్థులతో శాంతానంద ఆశ్రమం పీఠాధిపతి గురుసేవానందస్వామి

వజ్రకరూరు, డిసెంబర్ 8 ప్రభాతవార్త
భగవద్గీత జయంతిను పురస్కరించుకొని నియోజకవర్గంలోని వజ్రకరూరు మండల కేంద్రంలోని టీటీడీ కళ్యాణ మండపంలో ఆదివారం కమలపాడు శాంతానంద ఆశ్రమం పీఠాధిపతి గురుసేవానందస్వామి ఆధ్వర్యంలో విద్యార్థులకు భగవద్గీత 12వ కంఠస్థ అధ్యాయంపై శ్లోకాల పోటీలు నిర్వహించారు. పోటీలకు 8 పాఠశాలలకు చెందిన దాదాపు 150 మంది వరకు విద్యార్థులు పాల్గొన్నారు. పోటీల్లో కొనకొండ్ల గ్రామంలోని మహాత్మా జ్యోతిరావు పూలే బాలుర గురుకులంకు చెందిన 6వ తరగతి విద్యార్థులు మందీప్‌కుమార్ మొదటి స్థానంలో నిలువగా, హోతూరుకు చెందిన భరత్ ద్వితీయ, పూలే గురుకులంకు చెందిన 7వ తరగతి విద్యార్థి ఎస్.కె.జంగి బంజార తృతీయ స్థానంలో నిలిచారు. ఈ పోటీలకు డాక్టర్ నాగశయనం న్యాయ నిర్ణేతగా వ్యవహరించారు. గెలుపొందిన విద్యార్థులకు పీఠాధిపతి గురుసేవానందస్వామి ప్రోత్సాహక బహుమతులు అందించారు. విద్యార్థులను ఎంజేపీ గురుకులం ప్రిన్సిపాల్ జోనాథన్ ఉపాధ్యాయులు ఎల్లమాంబ, వరలక్ష్మి, వసుంధర, రాము, రామకృష్ణ తదితరులు అభినందించారు. ఈ కార్యక్రమంలో గోపాల్‌రెడ్డి, రామాంజినేయులు, రమేష్, మల్లికార్జున, నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## 12న ఉచిత మెగా వైద్య శిబిరం

ఉరవకొండ, డిసెంబర్ 8 ప్రభాతవార్త



కొత్త శరత్

చేనేత రాష్ట్ర నాయకులు దివంగత తన తండ్రి కొత్త శ్రీనివాసులు ప్రథమ వర్ధంతిను పురస్కరించుకొని ఈనెల 12వ తేదీన గురువారం పట్టణంలోని సమైరా పాలి క్లీనిక్‌లో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించడం జరుగుతుందని నిర్వాహకులు, ఉరగాద్రి చౌడేశ్వరిదేవి ఆలయ ఛైర్మెన్ కొత్త శరత్ తెలిపారు. ఆదివారం ఆయన స్థానిక విలేఖరులతో మాట్లాడుతూ అనంతపురానికి చెందిన భార్గవి అర్జున్ ప్లాస్టిక్ సర్జరీ, ఇ.ఎన్.టీ, కిమ్స్ హాస్పిటల్స్ సహకారంలో నిర్వహిస్తున్న ఉచిత మెగా వైద్య శిబిరంలో కార్డియాలజీ, కంటి, ఇ.ఎన్.టీ, యూరాలజీ, జనరల్ మెడిసిన్, జీ.ఆర్.బీ.ఎస్, బీపీ, ఇ.సీ.జీ, 2డీ ఎకో చేయబడుతుందన్నారు. ఈ ఉచిత మెగా వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కొత్త శరత్ కోరారు.

## 10 నుంచి దర్గా హొన్నూరుస్వామి ఉరుసు

ఉరవకొండ, డిసెంబర్ 8 ప్రభాతవార్త
నియోజకవర్గంలోని వజ్రకరూరు మండలం చాబాల గ్రామంలో వెలసిన దర్గా హొన్నూరుస్వామి 39వ ఉరుసు మహోత్సవం స్వస్తిశ్రీ క్రోదినామ సంవత్సరం మార్గశిర శుద్ధ దశమి ఈనెల 10వ తేదీ నుండి ప్రారంభమవుతాయని దర్గా కమిటీ, గ్రామ ప్రజలు తెలిపారు. 10న మంగళవారం గంధం కార్యక్రమం జరుగనుండగా రాత్రి కరె నాగప్ప ఇంటి నుండి ఊరేగింపుతో గంధము దర్గాను చేర్చడం జరుగుతుందన్నారు. 11న బుధవారం ఉరుసు జరుగనుండగా రాత్రి 1.30 గంటలకు కొమ్మే పెద్ద కుళ్ళాయప్ప ఇంటి నుండి షంషీర్ దర్గా చేర్చడం జరుగుతుందని తెలిపారు. ఉరుసు రోజు రాత్రి 7 స్టార్ అరె క్రెస్టా కార్యక్రమం జరుగుతుందని వివరించారు. భక్తులు పెద్దఎత్తున ఉరుసు ఉత్సవాల్లో పాల్గొని జయప్రదం చేయాలని దర్గా కమిటీ కోరింది.



హొన్నూరుస్వామి

04ATP08_04ATP08.qxd 08-12-2024 PM 10:58 Page 1



# పంపునూరు సుబ్రహ్మణ్యేశ్వరస్వామి సేవలో ఎమ్మెల్యే దగ్గుపాటి కుటుంబం

## - ఆదివారంఉదయం స్వామివారికి ప్రత్యేక పూజలు
## - ఆలయ మర్యాదలతో స్వాగతం.. వేదమంత్రాలతో ఆశీర్వచనాలు




ఆలయంలో స్వామిని దర్శించుకుంటున్న ఎమ్మెల్యే దగ్గుపాటి, కుటుంబ సభ్యులు

అనంతపురం అర్బన్, డిసెంబర్ 8 ప్రభాతవార్త

అనంతపురం జిల్లాలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన పంపనూరు సుబ్రహ్మణ్యేశ్వరస్వామిని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గు పాటి ప్రసాద్ దర్శించుకున్నారు. ఆదివారం ఉదయం తన కుటు ంబ సభ్యులతో కలసి పంపనూరు వెళ్లగా, అక్కడ అధికా రులు, అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు.

అనంతరం సుబ్రహ్మణ్యేశ్వర స్వామికి ఎమ్మెల్యే దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్బన్ నియోజకవర్గ ప్రజలం తా బాగుండాలని, ముఖ్యమంత్రి చంద్రబాబుకి రాష్ట్రాన్ని మరి ంత సమర్ధవంతంగా నడిపించే శక్తి నివ్వాలని పూజలు చేశారు. అనంతరం ఆలయ ఆవరణంలో చాలా సేపు గడిపారు. ఎమ్మెల్యే దగ్గుపాటి దంపతు లను ఆలయ ప్రధాన అర్చకులు వేదంత్రాలతో ఆశీర్వ దించి, తీర్థప్రసాదాలు అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ.. ఎంతో మహిమ గల పంపునూరు సుబ్రహ్మణ్యే శ్వరస్వామిని దర్శించుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. స్వామి వారిని దర్శించుకోవడం ఒక ప్రత్యేక అనుభూతినిచ్చిందన్నారు.

# శ్రీమాన్ పప్పూరు రామాచార్యుల విగ్రహ్యానికి ఘనంగా నిచ్చెనమెట్లు ఆవిష్కరణ



శ్రీమాస్ పప్పూరు రామాచార్యులు విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న దృశ్యం



నిచ్చెన మెట్లను ఆవిష్కరిస్తున్న దృశ్యం

అనంతపురం, డిసెంబర్ 8 ప్రభాతవార్త బ్యూరో

అనంతపురం నడిబొడ్డున జిల్లా జడ్జి బంగ్లా ఎదురుగా ఉన్న స్వాతంత్ర్య సమరయోధుడు, శ్రీసాధన పత్రిక సంపాదకులు, సహకార గ్రంథాలయ ఉద్యమ నేత, అనంతపురం పురపాలక సంఘ అధ్యక్షులు, శ్రీభాగ్ ఒడంబడికలో రాయలసీమ నుంచి ప్రాతినిధ్యం వహించిన శ్రీమాన్ పప్పూరు రామాచార్యులు విగ్రహానికి నిచ్చెన మెట్లు లేవన్న విషయాన్ని కలెక్టర్ దృష్టికి, మేయర్, మున్సిపల్ కమిషనర్ల దృష్టికి తీసుకెళ్లగా వెంటనే వారు స్పందించి నిచ్చెనమెట్లను ఏర్పాటు చేశారు. ఆదివారం నిచ్చెనమెట్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ కొగటం విజయభాస్కర్‌రెడ్డి, పప్పూరు రామాచార్యులు, మను మడు విజయ్‌కుమార్, మనవరాలు జమున, జ్వాలాపురం శ్రీకా ంత్, ప్రముఖ సాహితీ విమర్శకులు ఆచార్య రాచపాలెం చంద్రశేఖర్‌రెడ్డి, ప్రముఖ కథ నవలా రచయిత డాక్టర్ శాంతినారాయణ, పప్పూరు రామా చార్యుల స్మారక కమిటీ నిర్వాహకులు హెచ్.నాగలింగయ్య, డాక్టర్ నానీల నాగేంద్ర, పూజారి ఈరన్న, రిటైర్డ్ రెవెన్యూ ఉద్యోగుల సంఘం నాయకులు పగడాల మల్లికార్జున, విశ్రాంత నేషనల్ ఇను ్సరెన్స్ డివిజనల్ మేనేజర్ ఓబుళపతి, ప్రజా గాయకుడు దాసరి ఆదినారాయణ, కుళ్లాయప్ప, సాకే భాస్కర్, చంద్రశేఖర్ శాస్త్రి, డాక్టర్ జెన్నే ఆనంద్‌కుమార్, కమ్మన్న, శ్రీనివా సులు, టి.ఓబులేసు తదితరులు హాజరయ్యారు. అనంతరం ఘనంగా నివాళులు అర్పించారు.

# 1వ డివిజన్‌లో జోరుగా టిడిపి సభ్యత్వ నమోదు

## - జోగి రాజేంద్ర ఆధ్వర్యంలో ఒకేరోజు 500కుపైగా సభ్యత్వాలు



సభ్యత్వాన్ని తీసుకున్న టిడిపి నాయకులు

అనంతపురం అర్బన్, డిసెంబర్ 8 ప్రభాతవార్త

అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకట ప్రసాద్ ఆదేశా ల మేరకు ఆదివారం నగరం లోని 1వ డివిజన్‌లో మహాత్మా గాంధీ నగర్, లెక్చరర్ కాలనీలలో తెలు గుదేశం పార్టీ నేతలు సభ్యత్వ నమోదు చేయించారు. టిడిపి నాయకులు జోగిరాజేంద్ర ఆధ్వం ర్యంలో ఆదివారం 500పైగా సభ్యత్వ నమోదు చేయించారు. ఆయన మాట్లా డుతూ.. సభ్యత్వ నమోదు చేయించు కోవడం వల్ల కలిగే ప్రయోజనాలు రూ.5 లక్షల భీమా సౌకర్యం, ఎవరైనా అనుకోకుండా మరణిస్తే మట్టి ఖర్చు లకు రూ.10వేలు అందించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో పద్మశాలి కార్పోరేషన్ డైరెక్టర్ పోతుల నరసింహులు, 1వ డివిజన్ కన్వీనర్ ఖాదర్ వలీ, నాయకులు ఎర్రిస్వామి, రంగా, నారాయణ, నాగరాజుయాదవ్, చక్రి, చంటి, గౌస్, సాయి, నాగరాజు గౌడ్, అం ్జన్, మహేష్ ఆచారి, శివరుద్ర య్య, ప్రవీణ్, భరత్, గోసాల బాలకృష్ణ, మ హ్మద్, హరి, కృపాకర్, దినేష్, రాహుల్, జిలాన్ తదితరులు పాల్గొన్నారు.

# రేపు సోనియా గాంధీ 78వ పుట్టిన రోజు సందర్భంగా వివిధ కార్యక్రమాలు

అనంతపురం, డిసెంబర్ 8 ప్రభాతవార్త బ్యూరో

ఈ నెల 9న మాజీ ఎఐసిసి అధ్యక్షురాలు సోనియాగాంధీ 78వ జన్మది నోత్సవం సందర్భంగా వివిధ కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు కాంగ్రెస్ పార్టీ అనంతపురం అర్బన్ ఇన్‌చార్జ్ ఎస్.దాదాగాంధీ ఆదివారం ఒక ప్రకటన ద్వారా తెలిపారు. మంగళవారం ఉదయం ఆదరణ సేవా హోంలో ఉన్నటు వంటి పేదలకు నిత్యావసర సరుకుల పంపిణీ కార్యక్రమం ఉంటుం దని, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు జిల్లా అధ్యక్షులు ఆర్.మధుసూ ధన్‌రెడ్డి విచ్చేయనున్నట్లు తెలిపారు. కావున ప్రతి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రతి ఒక్కరూ హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

# ప్రశాంతంగా ఎన్‌ఎంఎంఎస్ పరీక్ష



పరీక్ష కేంద్రాన్ని తనిఖీ చేస్తున్న ఏసి గోవిందనాయక్

అనంతపురం న్యూటౌన్, డిసెంబర్ 8 ప్రభాతవార్త

2024-25 విద్యా సంవత్స రము నకుగాను నేషనల్ మీన్స్ -కమ్-మెరిట్ స్కాలర్‌షిప్ (ఎన్ఎం ఎంఎస్) పరీక్ష ఆదివారం ఉదయం 10 గంటల నుంచి 1 గంట వరకు జరిగింది. ఈ పరీక్ష 3665 మంది విద్యార్థులకుగాను 162 మంది విద్యార్థులు గైర్హాజరు క ఆవడంతో 3503 మంది విద్యార్థులు మాత్రమే హాజరయ్యా రని డిఇఒ ఎం.ప్రసాద్‌బాబు, ఏసి గోవింద నాయక్ తెలిపారు. ఈ పరీక్షల కేంద్రాలను ఏసి తనిఖీ చేశారు. ఈ పరీక్షకు సంబంధించిన ప్రాథమిక కీ సోమవారం నుంచి ప్రభుత్వ పరీక్షల సంచాలకులు కార్యాలయ వారి వెబ్‌సై ట్‌లో అందుబాటులో ఉంటుంది. ఈ ప్రాథమిక కీ విషయంలోని అభ్యంత రములు ఉన్నచో ఈ నెల 16వ తేది సాయంత్రం ఐదు గంటలకు సంబంధిత స్కూల్ లాగిన్‌లో గల గ్రీవెన్స్ లింక్ ద్వారా ఆన్లైన్‌లో స్వీకరిస్తామన్నారు. సరైన ఆధారాలు ఉన్న అభ్యంతరాలు మాత్రమే పరిశీలిస్తామన్నారు.

# అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు - ఎస్ఐ ఆంజనేయులు



గ్రామస్తులతో మాట్లాడుతున్న ఎస్ఐ

పెద్దవడుగూరు, డిసెంబర్ 8 ప్రభాతవార్త

గ్రామాల్లో ఎవరైనా అసాం ఘిక కార్యకలాపాలకు పాల్ప డితే కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ ఆంజనేయులు హెచ్చరిం చారు. మండలంలోని ఆవుం లాపల్లి, విరుపాపురం గ్రామా ల్లో ఆదివారం గ్రామసభలు నిర్వహించి ప్రజలతో సమావేశ మయ్యారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లా డుతూ గ్రామాల్లో ఎవరూ గొడవలకు పాల్పడరాదన్నారు. ఎవరైనా గొడవలు సృష్టిస్తే కఠిన చర్యలు తప్పవన్నారు. పేకాట, మట్కా వంటి అసాంఘిక కార్యకలాపాలపై సమాచారం ఇవ్వాలన్నారు, పొలాల్లో రైతుల మోటర్ల వైర్లు దొంగత నాల పట్ల అప్రమత్తంగా వుండాలన్నారు. రాత్రిపూజ ఎవరైనా అనుమానా స్పదంగా కనిపిస్తే 100కు సమాచారం ఇవ్వాలన్నారు. అలాగే సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా వుండాలని ఎస్ఐ తెలియచేశారు.

# రైతులకు చెందిన 3 విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ల ధ్వంసం

## రాగి తీగలను ఎత్తుకెళ్లిన దొంగలు



ట్రాన్స్ ఫార్మర్లను ద్వసం చేసిన దృశ్యాలు

ఉరవకొండ, డిసెంబర్ 8 ప్రభాతవా ర్త నియోజకవర్గంలోని వజ్రకరూరు మండలం రాగులపాడు గ్రామం వద్ద హంద్రీనీవా కాలువ సమీపంలో రైతులకు చెందిన 3 విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్లను దుండగులు ధ్వంసం చేశారు. ట్రాన్స్ ఫార్మర్లలోని విలువైన రాగి తీగలను ఎత్తుకెళ్లారు. ఆదివారం ఉదయాన్నే పొలాలకు వెళ్లిన బాధిత రైతులు వెంకటరెడ్డి, సుధాకర్ రెడ్డి, కురుబ నాగరాజు, కురుబ వశికేరప్ప, గంట వశికేరప్ప లు విషయాన్ని గమనించి పోలీసులకు సమాచారం అందించారు. దీంతో వజ్రకరూరు ఎస్సై నాగుస్వామి సిబ్బందితో ఘటనా స్థలానికి చేరుకొని దుండగులు ధ్వంసం చేసిన ట్రాన్స్ ఫార్మర్లను పరిశీలించారు. విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్లను ధ్వంసం చేయడంతో వ్యవసాయ కనెక్షన్లకు విద్యుత్ సరఫరా నిలిచిపోయి పంట పొలాలకు హంద్రీనీవా కాలువ ద్వారా నీటి పంపింగ్ ఆగిపోయింది. ట్రాన్స్ ఫార్మర్లను ఎవరు ధ్వంసం చేసి ఉంటారన్న విషయమై పోలీసులు విచారణ నిర్వహిస్తున్నారు. విద్యుత్ శాఖ అధికారులు ద్వంసమైన ట్రాన్స్ ఫార్మర్ల స్థానంలో కొత్త ట్రాన్స్ ఫార్మర్లను వెంటనే ఏర్పాటు చేయాలని రైతులు కోరుతున్నారు.

# చీటింగ్ కేసులో ముగ్గురి అరెస్టు - 14 రోజులు రిమాండ్ - ఎస్సై

తనకల్లు, డిసెంబర్ 08 ప్రభాతవార్త:

చీటింగ్ కేసులలో తనకల్లు మండలానికి చెందిన కొక్కంటి శ్రీనివాసులు నాయుడు, నీలకంఠరెడ్డి మరియు నాగమల్లారెడ్డిలు అరెస్టు చేసి 14రోజులు జుడిషియల్ రిమాండ్ విధించినట్లు ఎస్సై గోపి తెలిపారు. ఈ సందర్భంగా చండిగర్‌కు చెందిన పునీత్ నంద అనే వ్యక్తి కదిరి పరిసర ప్రాంతాలలో రైతుల నుండి తక్కువ ధరకు భూమిని కొనుగోలు చేసి, బెంగళూరు, ఢిల్లీ తదితర ప్రాంతాల్లో ఉన్న వారిని మభ్యపెట్టి ఆ భూముల యందు పండ్ల తోటలు పెంపకం చేసి నెలకు రూ.10 నుండి రూ.15వేల వరకు ఆధాయం ఇస్తానని మోసం చేసి వారికి సదరు భూమిని రిజిస్ట్రేషన్ చేసి, పండ్ల తోటలు పెట్టకుండా వారిని మోసం చేసి వారి దగ్గర నుండి కోట్ల రూపాయలు గడించినాడన్నారు. కొక్కంటి రెవెన్యూ గ్రామం, కొండవెనుకపల్లి దగ్గర ఉన్న పొలాలను ముద్దాయిలు కొక్కంటి శ్రీనివాసులు నాయుడు, నీలకంటారెడ్డి మరియు నాగమల్లారెడ్డిలు మధ్యవర్తుల ద్వారా పునీత్ నందకు చూపించి, రెవెన్యూ అధికారుల సహాయంతో నాగమల్లారెడ్డి యొక్క 1బి ఖాతా నందు అతనకు చెందిన సర్వే నెంబర్లు 1531-2, 1532-1 మరియు 1677లలో వరుసగా ఒకటవ సర్వే నెంబరులో 1.78సెంట్లు భూమి, రెండవ సర్వే నెం బర్‌లో 1.62సెంట్లు భూమి మరియు మూడవ సర్వే నెంబర్‌లో 2.58సెం ట్లు భూమి మొత్తం 5.98సెంట్లు భూమిని అక్రమంగా ఎక్కించి, ఆ భూమిని మధ్యవర్తుల ద్వారా పునీత్ నంద ద్వారా బెంగళూరులో ఉన్న ఒక వ్యక్తికి భూమిని అమ్మడం జరిగిందన్నారు. తద్వారా కొక్కంటి శ్రీని ్వాసులు నాయుడు, నీలకంఠరెడ్డి, నాగమల్లారెడ్డి మరియు మధ్యవర్తులు బాధితుడిని మోసం చేసి రూ.12లక్షల లబ్ది పొందారని, ఈ క్రమంలో బాధితుడు భూమి లేదని తెలుసుకొని తనకల్లు పోలీస్‌స్టేషన్ నందఉ పునీత్‌నందు మరియు నాగమల్లారెడ్డి పై చీటింగ్ కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. తనకల్లు ఎస్సై గోపి మరియు వారి సిబ్బంది కొక్కంటి శ్రీనివాసులు నాయుడు, నీలకంఠరెడ్డి మరియు నాగమల్లారెడ్డిని తనకల్లు మండలం మండ్లిపల్లి మీట్ట వద్ద విఆర్ ఫ్యామిలీ రెస్టారెంట్ దగ్గర అరెస్టుచేసి 14 రోజులు రిమాండ్‌కు పంపించడం జరిగిందని ఎస్సై తెలిపారు.

# విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో నిర్వహించిన సభ విజయవంతం

నంబులపూలకుంట, డిసెంబర్ 8 ప్రభాతవార్త

నేడు నంనబుల పూలకుంట మండల పరిధిలోని ప్రపంచ ప్రసిద్ది గాంచి నటువంటి తిమ్మమ్మ మర్రిమాను వద్ద విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్య ంలో హిందూ దేవాలయాల పరిరక్షణ కోసం హిందూ సమ్మేళనం మహా సభ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల ఎంపిడిఓ పెద్దలు జాతీయవాది శ్రీదేశం అంజినప్ప విచ్చేశారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ.. మొట్టమొదట భారతదే శంలో పుట్టడం అనే మన అదృష్టంగా భావించాలన్నారు. అదే విధంగా ఈ దేశంలో పుట్టి ఈ దేశంలో పెరిగి ఈ దేశ శ్వాస తీసుకుంటున్న మనందరం కూడా దేశానికి ఏదో ఒక మేలు చేసే విధంగా కొనసాగాలన్నారు. విశ్వహిం దూ పరిషత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ సమావేశానికి ఈ పవిత్ర పుణ్యక్షేత్రానికి నేను ముఖ్య అతిథిగా రావడం నేను అదృష్టంగా భావిస్తున్నా ను అని ఇలాంటి గొప్ప కార్యక్రమానికి హిందువులందరూ పెద్ద సంఖ్యలో పాల్గొన్నందుకు అం దరిని అభినందిస్తున్నానన్నారు.

అదే విధంగా విశ్వహిం దూ పరిషత్ ఆధ ్వర్యంలో 2025 జనవరి 5న విజయవాడలో జరిగే లక్షలాది మంది హిందూ శంఖారావం మహాసభకు సంబం ధించినటు వంటి పలు విషయా లను రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ ఆంధ్రప్రదేశ్ ప్రాంత వ్యవసాయ ప్రముక్ శ్రీ సుధాకర్ జి.విహెచ్‌పి మండల ఇన్‌చార్జ్ గోపాల్ కృష్ణ మాట్లాడుతూ.. విశ్వ హిందూ పరిషత్ ఆధ్వర్యంలో జరుగుతు న్నటువంటి ఈ బహుత్కరమై_నటువంటి ఈ కార్యక్రమంలో ప్రతి హిం దువు తప్పనిసరిగా ఈ హిందూ శంఖారావంలో పాల్గొనాలన్నారు. అదే విధంగా హిందూ దేవాల యాలపై జరుగుతున్నటు వంటి దాడులను అరికట్టాలన్నారు. హిం దూ దేవాలయాలపై పెత ్తనం చెలాయిస్తున్నటువంటి ప్రభుత్వ ఎండోమెంట్ నుండి మా గుడిలను మేమే సంరక్షించుకు నే విధం గా చట్టం తీసు కునే విధంగా చట్టం తీసుకుని రావాలన్నా రు. అదే విధంగా హిందువుల ందరూ కూడా ఐక్య తతో ఉండి నిత్యం గుడులలో పూజలు జరిగే విధంగా అభివృ ద్ధి చేసుకునే విధంగా హిందువలందరూ కలిసి కట్టుగా ఉండాలన్నారు. తిరు మల తిరుపతి లడ్డు విషయాల మీద ప్రతి హిందువుకు తెలిసిందేనని అలా ంటి విషయాలను దృష్టిలో ఉంచుకుని గుడిలను సంరక్షించుకునే విధంగా చట్టం తీసుకొని రావాలని విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తం గా ఇలాంటి సమ్మేళనాలు నిర్వహిస్తు న్నామన్నారు. ఈ సమావ ేశంలోని విహెచ్‌పి నంబులపూలకుంట రెవెన్యూ మండల కన్వీనర్ జయరాములు మాట్లా డుతూ.. పెద్ద ఎత్తున హిందూ బంధువులు, భజన కళాకారులు, వివిధ క్షేత్రాల వారు, యువకులు, వివిధ గ్రామాల నుంచి పెద్ద ఎత్తున ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. అలాగే వచ్చిన వారందరికీ భోజన వసతి కల్పించిన తిమ్మమ్మ మర్రిమాను ఆలయ కమిటీ సభ్యులకు, కుర్చీలు షామియ ానాలు తదితర ఏర్పాట్లు ఉచితంగా అందించిన షిండే ఆంజినేయులుకి వీటి రవాణా ఖర్చుల నిమిత్తం ముందుకు వచ్చిన యోగేశ ్వరకి అలాగే ఇంత మందికి ఉచితంగా వంట చేసిన భాస్కర్‌రెడ్డి, గణేష్‌నా యక్‌కి ఇంకేంటి ప్రచారం చేసినటువంటి దేవకి కృతజ్ఞతలు తెలిపారు.



మాట్లాడుతున్న అతిథులు

# ఎస్.గూడూరులో బిజెపి సభ్యత్వ నమోదు

పుట్లూరు, డిసెంబర్ 8 ప్రభాతవార్త

మండలంలోని శనగల గూడూరు గ్రామంలో ఆదివారం భారతీయ జనతా పార్టీ శింగనమల అసెంబ్లీ కో కన్వీనర్ కుందు శ్రీనివాసులరెడ్డి ఆధ్వ ర్యంలో బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన ప్రధాని నరేంద్రమోడి దేశానికి చేస్తున్న సేవలను ప్రజలకు వివరిస్తూ సభ్యత్వాలు చేపట్టారు. సోలార్ పథకం ద్వారా ప్రతి ఇంటికి సోలార్ కరెంట్, రైతులకు కిసాన్ సమ్మాన్ నిధి ద్వారా సంవత్సరానికి 6 వేల రూపాయలు, ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం కింద పేదకు ఇళ్లు, విశ్వకర్మ యోజన పథకం కింద ప్రతి చేతివృత్తి పనుల వారికి తక్కువ వడ్డీతో రుణాలు, జీవనజ్యోతి పథకం ద్వారా 365 రూపాయలతో బీమా సౌకర్యం, జన్‌ధన్ యోజన ద్వారా జీరో అకౌంట్లు, గర్భవతులకు పౌష్టికాహారం, అంగన్‌వాడి స్కూల్ పిల్లలకు ప్రోటీన్, విటమిన్స్ ఆహారం,, ప్రధానమంత్రి ఆరోగ్యశ్రీ ద్వారా 5 లక్షల రూపాయల వరకు ప్రమాదంతో గాయ పడిన వ్యక్తికి వెంటనే చికిత్స చేయడం రైతులకు సబ్సిడీపై ఎరువులు, డ్రి ప్పులు, రైతు పరికరాలు ఇలా ఎన్నో కార్య క్రమాలు ప్రధాన మంత్రి నరేంద్రమోడి చేపట్టారని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఉపా ధ్యక్షులు రామిరెడ్డి, నరసింహారెడ్డి, భీమలిం ాగశ్వ ర్‌రెడ్డి, ధర్మప్రచార ధనుంజ యరెడ్డి, అనంత శివారెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.



సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి నాయకులు

# నేడు కలెక్టరేట్‌లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక

## - జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్



జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్

అనంతపురం కలెక్టరేట్, డిసెంబర్ 8 ప్రభాతవార్త

సోమవారం అనంతపురం కలెక్టరేట్‌లోని రెవెన్యూ భవనంలో ఉదయం 9 నుండి మధ్యాహ్నం 1 వరకు ప్రజా సమస్యల పరిష్కారవేదిక కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని అన్ని శాఖల అధికారులు పాల్గొంటారని ప్రజలు ఈ ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో తమ వివరాలతో పాటు సమస్యలను అర్జీల రూపంలో అందచేయాలన్నారు. ఈ అవకాశాన్ని జిల్లాప్రజలు సద్వినియోగం చేసుసుకోవాలని ఆయన కోరారు.

# మాలదారులకు కొనసాగుతున్న భిక్ష



మాలదారులకు భిక్ష వడ్డిస్తున్న రమేష్‌రెడ్డి

తాడిపత్రిటౌన్, డిసెంబర్ 8 ప్రభాతవార్త

కార్తీకమాసం పురస్కరిం చుకుని శివమాల, అయ్యప్పస్వా మి మాల ధరిం చిన మాల దారులకు వైకాపా రాష్ట్ర కార్యద ర్శి రమేష్‌రెడ్డి, ఆయన సోదరు డు కొనుదుల సురేష్‌రెడ్డి లు శివాలయం రోడ్డులోని శ్రీఅయ్య ప్పస్వామి ఆలయ ంలో ఏర్పాటు చేసిన భిక్ష కార్యక్రమం కొనసాగు తోంది. ప్రతి ఏడాదిలాగే ఈ ఏడాది కూడా మాలదారులకు భిక్ష కార్యక్రమాన్ని ప్రారంభిం చారు. 41 రోజుల మండలదీక్షలో ప్రతి రోజు మధ్యాహ్నం మాలదారులకు భిక్ష ఏర్పాటు చేస్తున్నారు. మాలదారులు ముందుగా అయ్యప్పస్వామికి పూజలు నిర్వహించి అనంతరం భిక్ష పాల్గొన్నారు.

# శ్రీఅశ్వత్థనారాయణస్వామికి ప్రత్యేక పూజలు



శ్రీఅశ్వత్థనారాయణస్వామిదృశ్యం

పెద్దపప్పూరు, డిసెంబర్ 8 ప్రభాతవార్త

మండలంలోని చిన్నప పూ ్రరు సమీపంలోని పెన్నా నది తీరాన వెలసిన శ్రీఅశ్వత్థ నారాయణస్వామి, శ్రీచక్రబీ. మలింగేశ్వరస్వామి ఆలయం లో ఆది వారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం శ్రీఅశ్వత్థనారాయణ స్వామికి అర్చకులు పంచామృతా భిషేకా లు నిర్వహించి వివిధ రకాల పుష్పాలతో ప్రత్యేకంగా అలంకరించారు. అదేవిధంగా శ్రీచక్రభీమలింగే శ్వరస్వామికి అర్చ కులు పంచామృతాభిషేకాలు నిర్వహించి స్వామివారిని పుష్పాలతో ప్రతే కంగా అలంకరించి మహామ ంగళహారతి నిర్వహించారు. భక్తులు పెద్దఎత్తున తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం హాజరైన భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.

# భూ సమస్యల పరిష్కారం కొరకు రెవెన్యూ సదస్సులు

పుట్లూరు, డిసెంబర్ 8 ప్రభాతవార్త

భూ సమస్యల పరిష్కారం కొరకు రెవెన్యూశాఖ ఆధ్వర్యంలో గ్రామస్థాయిలో రెవెన్యూ సదస్సులను నిర్వహించి ప్రజలు ఎటువంటి అసౌకర్యానికి గురికాకుండా రాష్ట్ర ప్రభుత్వం రైతు సేవలో రెవెన్యూ శాఖ అనే బృహత్తర కార్యక్రమాన్ని చేపటినట్లు తహశీల్దార్ శేషారెడ్డి తెలిపారు. ఇందులో భాగంగా ఈ నెల 10న గాండ్లపాడు. 11న ఎస్.గూడూరు, 17న పుట్లూరు. 18న చాలవేముల, 19న కుమ్మనమల, 20న చెర్లోపల్లి, 21న వెల్లుట్ల, 27న కడవకల్లు, 28న సూరేపల్లి, జనవరి 2న దోసలేడు. 3న చింతకుంట, 4న కందికాపుల, 7న మడుగుపల్లి, 8న చిన్నమల్లేపల్లి, 9న కోమటికుంట్ల, 10న గరుగుచింతలపల్లి రెవెన్యూ గ్రామాల్లో సదస్సులు నిర్వహించి వచ్చిన అర్జీలకు 30 రోజుల్లో పరిష్కారం చేసేలా అధికారులు చర్యలు తీసుకుంటారన్నారు. ఈ రెవెన్యూ సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలని తహశీల్దార్ సూచించారు.